## పోలి కొండల అక్రమాల వైపు...సబ్‌కలెక్టర్ చూపు

**క్షుణ్ణంగా పరిశీలించిన వైనం - సచివాలయం పక్కనే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశం**

రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

రాజంపేట రెవెన్యూను ఒక కుదుపు కుదిపిన పోలికొండల అక్రమాలపై జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాలతో నూతన సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్ దృష్టి సారించారు. పోలికొండలను అక్రమంగా తవ్వి అనధికారికంగా లేఅవుట్ వేసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను వ్యాపారంగా మార్చేందుకు జరిగిన ప్రయత్నంలో రాజంపేట ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి ఇక్కడి నుంచి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఒక వీఆర్ఒ సస్పెండ్ అయ్యారు. తహశీల్దారు సుబ్రమణ్యంరెడ్డికి షోకాజ్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఈ ఫైళ్లను పరిశీలించిన సబ్‌కలెక్టర్ మంగళవారం స్వయంగా పోలిచెరువు పక్కనే ప్రభుత్వ భూమిని కొల్లగొట్టి చేసిన రోడ్డును పరిశీలించారు. ఆ తర్వాత అనుమతి లేకుండా చేసిన లేఅవుట్‌ను పరిశీలించారు. అదేవిధంగా పోలి సచివాలయం పక్కనే చదును చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలంలో కూడ హెచ్చరికబోర్డు ఏర్పాటు చేయాలని ఇన్‌ఛార్జి తహశిల్దారు శ్రీకాంత్‌రెడ్డిని ఆదేశించినట్లు తెలిసింది. ఈ స్థలం వివరాలను సబ్‌కలెక్టర్ పరిశీలించినట్లు తెలిసింది. ఏది ఏమైనా సబ్‌కలెక్టర్ కూడ పోలి కొండల అక్రమాలపై పరిశీలించిన నేపథ్యంలో మరలా ఏమి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 01 ఫిబ్రవరి 2023


## పేదల ఇళ్ల వద్దకే ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



గాలివీడు.జనవరి31 ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదల ఇళ్ల వద్దకే వాలంటీర్లు ద్వారా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం గాలివీడు మండలం పందికుంట గ్రామంలోని తాండా, బత్తిన వాండ్లపల్లి, కొర్లకుంట గ్రామంలో ఎగువ తువ్వపల్లి, దిగువ తువ్వపల్లిల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశబెట్టిన నవరత్న పథకాలుతో సకల జనులు సంక్షేమం జరుగుతోందన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలుకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు. పందికుంట గ్రామంలోని తాండాకు ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని, పక్కా గృహాలు మంజూరు చేస్తామని, కొర్లకుంట గ్రామంలోని వెంకటేశ్వర గుట్టనుంచి తువ్వపల్లి వరకు రహదారి నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, యధుబూషణ్‌రెడ్డి, ఎంపిడివో శేఖర్‌నాయక్, అమర్‌నాథరెడ్డి, సర్పంచ్ ఉమాపతి రెడ్డి, జ్యోతమ్మ, ఎంపిటిసి ముత్యాలమ్మ, నాయకులు పాల్గొన్నారు.

# తామర మడుగు భూమిపై అధికారులు మౌనం!

**మా పరిధిలోకి రాదంటున్న దేవాదాయ శాఖ - రెవిన్యూలో ఉన్నా పట్టించుకోని అధికారులు**

**కబ్జాదారునికి పట్టం కడుతున్న అధికారులు! - 5 ఎకరాల తామర మడుగు అర్ధ ఎకరాకు చేరింది**

**తామర మడుగు చుట్టూ ఆక్రమణలు**



కబ్జాకు గురై మిగిలిన తామర మడుగు భూమి. తామర మడుగు భూమిలోకి వెళ్ళే దారిలో కంచె వేసిన దృశ్యం.

బద్వేలు, జనవరి 31 ప్రభాతవార్త :

ప్రసిద్ధిగాంచిన లక్ష్మీపాలెం లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తామర మడుగు భూమి పూర్తిగా కబ్జకు గురైంది. 5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తామర మడుగు భూమి నేడు అర్ధ ఎకరా కూడా కనపడని పరిస్థితి ఏర్పడిందంటే దీనికి ఎవరు కారణం? కబ్జాదారులు దర్జాగా కబ్జా చేసినా వారిపైన రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ రోజు తామర మడుగు భూమి కనుమరుగైంది. లక్ష్మీపాలెం దేవస్థానానికి సంబంధించిన తామర మడుగు భూమి మా ఆధీనంలోకి రాదని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. రెవిన్యూ పరిధిలోకి వచ్చినా వారు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఈ రెండు శాఖల సమన్వయ లోపం వలనే గత కొద్ది నెలలుగా తామర మడుగు భూమిని కబ్జా చేస్తూ చేస్తూ పూర్తిగా ఆనవాళ్ళు లేకుండా పోయింది. ఆనాడు లక్ష్మీపాలెం దేవస్థానంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించేందుకు తామర మడుగులో పూసిన తామర పుష్పాలను తీసుకొని వచ్చి ప్రతి రోజూ స్వామివారికి అలంకరించి పూజలు చేసేవారు. అలా తామర మడుగు ప్రసిద్ధిగాంచడమేగాక వాటి పువ్వులు పట్టణంలోని అన్ని దేవాలయాలకు వెళ్ళేవి. గత కొద్ది నెలల క్రిందట కూడా తామర మడుగు నుండి అనేక పుష్పాలు తెచ్చి లక్ష్మీపాలెంలో పూజలు చేసిన సంఘటనలు ఉన్నాయి. కానీ ఈ రోజు ఆ తామర మడుగు భూమి పూర్తిగా కనుమరుగు కావడమే అధికారుల మౌనమే కారణం అంటున్నారు. కబ్జాకు పాల్పడింది ఎవరని తెలిసి కూడా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. గతంలో పత్రికల్లోనూ, మీడియాలోనూ ఈ అంశంపై అనేక మార్లు చర్చకు వచ్చినా అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకొని పూర్తిగా వదిలేశారు. నామ మాత్ర చర్యలు కబ్జాదారులకు ఊరటనిచ్చే విధంగా కనపడుతున్నాయి. దేవాదాయ అధికారులు మాత్రం మా పరిధిలోకి రాదని చేతులెత్తేస్తున్నారు. ప్రధానంగా లక్ష్మీపాలెం దేవస్థానం భూములు అంటేనే దేవాదాయ శాఖ పరిధిలోకి రావాలి. కానీ వారి రికార్డులో తామర మడుగు భూమి తమకు కనపడలేదని చెప్పడం శోచనీయం. స్థానికంగా ఉండే సచివాలయ వీఆర్వోలు, పంచాయతీ అధికారులు, గ్రామ అధికారులు పూర్తిగా వదిలేయడమే కాకుండా కబ్జాదారులకు పట్టం కట్టినట్లు వదిలేయడమే చేసిన పెద్ద తప్పు. తామర మడుగు కబ్జాకు గురవుతుందని గతంలో తెలిసినపుడు స్థానిక అధికారులు కొంత మంది వెళ్ళినప్పటికీ కబ్జాదారులకు, అధికారులకు మధ్య జరిగిన ఒప్పందాల వల్లే మౌనంగా ఉన్నారని లక్ష్మీపాలెం గ్రామస్తులు ఆరోపించారు. ఒక సెంటు స్థలం ఆక్రమిస్తేనే పరుగులు పెట్టే అధికారులు ఎకరాల కొద్దీ దేవాలయ భూమి ఆక్రమణకు గురవుతుంటే పట్టించుకోకుండా ఉన్నారంటే దీని వెనుక ఆంతర్యం ఏమిటో స్పష్టంగా అర్ధమవుతుందని భక్తులు అంటున్నారు. లక్షల రూపాయలు విలువైన దేవాదాయ భూములు అన్యాక్రాంతానికి గురవుతుంటే పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్టకరం. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవలసింది పోయి తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ చూసీ చూడనట్లు వ్యవహరించడమే దీనికి ప్రధాన కారణం అంటున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప భవిష్యత్తులో దేవాదాయ భూములు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని లక్ష్మీపాలెం గ్రామస్తులు మండిపడుతున్నారు.

## సచివాలయానికి వచ్చే సర్వీసులను ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి

**-ఎన్‌హెచ్-71 మదనపల్లె-పీలేరు భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి**

**-మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి**

**-ఇళ్ల నిర్మాణాలును వేగవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, సమావేశానికి హాజరైన స్థానిక రైతులు

పీలేరు, జనవరి 31ప్రభాతవార్తః

సచివాలయానికి వచ్చే వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ గిరీషా పీఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పీలేరు మండలంలోని బోడుమల్లువారిపల్లె, వేపులబైలు గ్రామ సచివాలయాలను కలెక్టర్ గిరీషా పీఎస్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. జాతీయ రహదారుల నిర్మానానికి సంబంధించి భూములు కోల్పోయిన వేపులబైలు గ్రామస్తులకు వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు. వేపులబైలు గ్రామానికి సంబంధించి మొత్తం 366 మంది భూములు కోల్పోయిన వారు ఉన్నారన్నారు. నష్టపరిహారం పంపిణీలో ఎటువంటి సమస్యలున్న ఉన్నతాధికారులకు తెలియజేసి పరిహారం అందించాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే వహించేది లేదని సచివాలయ వీఆర్వోకు సూచించారు. సచివాలయం పరిధిలో ఎంతమంది గర్భిణీలు ఉన్నారు. ఎంతమంది రక్తహీనతతో బాధపడేవారందరికి ఐరన్ మందులు పౌష్టికాహారం అందేటట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని ఏఎన్ఎమ్‌లకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే ఉద్దేశ్యంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. ఈకేవైసీ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని గడువు దాటి ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు మ్యుటేషన్ అర్జీలను రిజెక్టు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులన్నీ గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చేసిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్స్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్‌మెంటురిజిస్టర్, సంక్షేమపథకాలకు సంబంధించిన అర్హుల ,అనర్హుల జాబితా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, తహశీల్దారు రవి, ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, సర్పంచి జయలక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమలే ఆయువు పట్టు!

**-జిల్లాలో 41 యూనిట్‌లకు రూ.3.24 కోట్లు మేరా రాయితీలు మంజూరు**

**-జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా**



రాయచోటి.జనవరి31 ప్రభాతవార్త

జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమలే ఆయువు పట్టు అని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జె.సి. మాట్లాడుతూ పరిశ్రమల స్థాపవన వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దొరకుతుందని, తద్వారా జిల్లా ఆర్థిక ప్రగతి కూడా మెరుగుపడుతుందన్నారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలలో ఔత్సాహిక నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమల శాఖ అధికారులకు, బ్యాంక్ అధికారులు దృష్టిసారించాలన్నారు. యువతకు ఉపాధినిచ్చే నైపుణ్య అభివృద్ధి కల్పనలో సంబంధిత అంశాల్లో శిక్షణ అందించి యువ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారిని ప్రోత్సహించాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ కింద వివిధ కేటగిరీలకు సంబందించి జిల్లాలో మొత్తం 1431 దరఖాస్తులు అందగా ఇప్పటి వరకు 13796 దరఖాస్తులకు ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని కూడా అర్హతలను పరిశీలించి త్వరితగతిన ఆయా శాఖలు అనుమతులు జారీ చేయాలని జేసి సూచించారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం పథకంలో భాగంగా 2020-23 ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ కింద రవాణా రంగంలో ఎస్సీ, ఎస్టీలకు పెట్టుబడి రాయితీ కింద 22 యూనిట్‌లు రూ.2.45 కోట్లు, పరిశ్రమల సేవా రంగంలో ఒక యూనిట్‌కు రూ.21.09 లక్షలు, జనరల్ కేటగిరీ కింద 2 యూనిట్‌లకు గాను పెట్టుబడి రాయితీ మొత్తం రూ.35.62 లక్షలు మంజూరయింది. 2015-20 పరిశ్రమల అభివృద్ధి పథకంలో భాగంగా పావలా వడ్డీ రాయితీ కింద 9 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ మొత్తం రూ.13.19లక్షలు మంజూరయింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజు, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి, డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా రంగాల లక్ష్యాలను అధిగమించాలి

**ప్రైమరీ సెక్టార్ల అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్ రామారాజు ఆదేశాలు**



కడప, జనవరి 31 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి.. లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో.. సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, పనుల పురోగతి, సాధించిన ప్రగతి.. తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ శాఖ పరిధిలో.. జిల్లాలో విస్తృత సాగుబడిని పెంచడంతో పాటు.. అధిక దిగుబడులను సాధించేలా.. యాజమాన్య పద్ధతులను రైతులు పాటించేలా అవగాహన పెంచాలన్నారు. ప్రతి రైతు కూడా.. సాగుచేసే పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ తో పాటు.. ఈ.కేవైసి ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు. ఆయా వ్యవసాయ, ఉద్యాన పంటలకు అవసరమైన సూక్ష్మ పోషక, ఖనిజ దాతువులను క్రమపద్ధతి ప్రకారం అందించేలా రైతులకు అవగాహనా పెంచాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలోని ఆర్బికేల ద్వారా.. వ్యవసాయ, ఉద్యాన రంగ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్బికేలలో సంబంధిత సిబ్బంది హాజరు నమోదు, పోస్టుల ఖాళీలు, భర్తీ చేసిన పోస్టుల వివరాలపై.. కలెక్టర్ సమీక్షించారు. ఎపిఎంఐపీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సన్న చిన్నకారు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుకు రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నారని.. అందుకు అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు పలు సూచనలు, సలహాలు అందించాలన్నారు. సూక్ష్మ నీటి సాగు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అంతేకాకుండా... అన్ని పశు వైద్యశాలల్లో పశువులకు సంబంధించి అన్ని రకాల వ్యాధులకు వైద్యం స్థానికంగానే అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆసుపత్రిలోను కనీస, మౌలిక వసతులను కల్పించనున్నట్లు.. అందులో భాగంగానే.. స్త్రీ పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా.. రైతులకు సీజన్ల వారీగా అవసరమైన అన్ని రకాల ఎరువులను, పెస్టిసైడ్స్ ను అన్ని ఆర్బికేల పరిధిలో అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్ల నిర్మాణ పనులను, అలాగే మార్కెటింగ్ గిడ్డంగుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారదా, ఏపీఎంఐపీ పీడి రవీంద్రారెడ్డి, డిసిఓ సుభాషిణి, ఎల్డిఎం దుర్గాప్రసాద్, హార్టికల్చర్ జిల్లా అధికారి, మార్కెటింగ్ శాఖ డి.ఎం, వివిధ ప్రాధాన్యత రంగాలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా మరణాలపై విచారణ

**ముగిసిన పోస్టుమార్టం- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**



మదనపల్లెక్రైం, జనవరి 31 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలోని పుల్లారెడ్డి వీధికి చెందిన చేనేత కార్మికుడు రమణ భవన నిర్మాణ కార్మికుడు రవిలు సోమవారం రాత్రి నాటుసారా తాగి మృతిచెందిన సంఘటనపై జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు మంగళవారం విచారణ చేపట్టారు. సోమవారం రాత్రి ఆపస్మారక స్థితిలో పడిఉన్న రమణ, రవిలను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారన చేయడంతో కుటుంబసభ్యులు మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకెళ్ళిపోయారు. అయితే కార్మికులు నాటుసారా సేవించి మృతి చెందినట్లు తెలియడంతో పోలీసులు కేసు నమోదు చేసి, స్వగ్రామాలకు తీసుకెళ్ళిన మృతదేహాలను తిరిగి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చి మార్చురీకి తరలించేలా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఏఎస్పీ రాజకమల్‌లు మంగళవారం మదనపల్లెకు చేరుకొని కార్మికులు మరణించిన పుల్లారెడ్డి వీధికి చేరుకొని ఘటనపై బాధిత కుటుంబసభ్యులను స్థానికులను విచారించారు. అదే విధంగా సంఘటనా స్థలాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పుల్లారెడ్డివీధి సమీపంలో చిల్లర దుకాణం చుట్టు సారా ప్యాకెట్లు పడి ఉండడాన్ని గుర్తించారు. మరణాలపై కార్మికుల కుటుంబసభ్యులను విచారించి సారా విక్రేతల వివరాలను సేకరించారు. అనంతరం రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కార్మికుల మరణాలపై సమగ్ర విచారణ చేస్తున్నట్లు చెప్పారు. అయితే రమణ కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్నాడని, రవి శ్వాసకోస సమస్యలతో మగ్గం పనులు మానేసి వైద్యం చేయించుకొంటున్నట్లు కుటుంబసభ్యులు చెప్పారన్నారు. మద్యం సేవించకూడదని వైద్యులుచెప్పినా వినకుండా మద్యం సేవించడం వల్లే మృతి చెందినట్లు సమాచారం ఉందన్నారు. కార్మికులు ఇద్దరూ అనారోగ్యంతో భాదపడుతూ పూటుగా నాటుసారా సేవించి మృతిచెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతుల శీరర అంతర్గత భాగాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)కు పంపుతున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

**సారా నియంత్రణకు ప్రత్యేకచర్యలు : ఎస్‌పి**

మదనపల్లె డివిజన్‌లో నాటుసార నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఎస్ఈబి పోలీసులతో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తూ నివారణకు చర్యలు తీసుకొన్నట్లు చెప్పారు. సబ్ డివిజన్ పరిధిలో జనవరిలో మొత్తం 92సారా కేసులు నమోదు కాగా 56 మందిని అరెస్టు చేసి వారి నుంచి 407లీటర్ల సారా లీటర్లు స్వాధీనంతో పాటు రూ.17901లీటర్లు ఊటను ధ్వంసం చేశా మన్నారు. గత ఏడాది 1767మద్యం కేసులు నమోదు కాగా 9039 మందిని అరెస్టు చేశామన్నారు. ఈ ఏడాదిలో సారా కేసులు పెరిగే అవకాశం ఉందని వివరించారు. జిల్లాలో 97 ప్రాంతాలను సారా రహిత గ్రామాలుగా గుర్తించామన్నారు. సారా కేసుల్లో పదే పదే పట్టుబడుతున్న నిందితులపై పీడియాక్టు చేయడంతో పాటు ఇప్పటికే ఏడుగురి ముద్దాయిలను నగర బహిష్కరణ చేసినట్లు ఎస్‌పి పేర్కొన్నారు. అలాగే 230 ప్రాంతాల్లో సారా తయారీ విక్రయాలు జరుగుతున్నట్లు వాటిపై నిఘా ఉంచామన్నారు. ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి దాడులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి, డిఎస్‌పి శ్రీనివాసమూర్తి, సిఐలు మురళీక్రిష్ణ, సత్యనారాయణ, శివాంజనేయులు, సాధిక్అలీ, ఎస్ఐలు చంద్రమోహన్, హరహరప్రసాద్, పాల్గొన్నారు.

## మైదుకూరు రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



మైదుకూరు, జనవరి 31 ప్రభాతవార్త :

మైదుకూరు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ కే.కే.ఎన్ అన్బురాజన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిసరాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని మైదుకూరు రూరల్ సి.ఐ నరేంద్రరెడ్డిని ఆదేశించారు. సర్కిల్ కార్యాలయ ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారుల సమన్వయంతో నాటుసారా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. రూరల్ సర్కిల్ లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో మహిళల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన 'దిశ' యాప్ పై అవగాహన కల్పించి డౌన్లోడ్ చేసుకోవడంతో పాటు రిజిస్టర్డ్ యూజర్ గా నమోదు చేసుకునేలా వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్నారు. పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ వెంట మైదుకూరు డియస్పి ఎస్.ఆర్ వంశీధర్ గౌడ్, రూరల్ సిఐ నరేందర్ రెడ్డి, అర్బన్ సీఐ బి.వి చలపతి సిబ్బంది ఉన్నారు.

## అక్రమ కట్టడాలపై చర్యలేవి

**టౌన్ ప్లానింగ్ అధికారులపై కౌన్సిలర్ల ఆగ్రహం**



ప్రొద్దుటూరు, జనవరి 31 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పాలకమండలి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన పాలక మండలి సాధారణ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో వేగవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన 22 అంశాలను పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే వార్డులలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు 21వ వార్డులో అమ్మవారి శాల సమీ పంలో రోడ్డుకు భూమి పూజ చేసి 3నెలలు గడిచినా పనులు మొదలు పెట్టలేదని కౌన్సిలర్ కొవ్వూరు స్వాతి అధికారుల దృష్టికి తీసుకురాగా సత్తెరమే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు నాలుగవ వార్డు కౌన్సిలర్ వరికుటి ఓబులరెడ్డి మాట్లాడుతూ కృష్ణయ్య దేవాలయం నిర్మించేందుకు గుంతలు తవ్వే క్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇవ్వలేదన్నారు అదే కాలనీలో ఐదు అంతస్తుల భావనానికి ఎలా అనుమతులు ఇచ్చారో స్పష్టం చేయాలని అధికారులను నిలదీశారు ఆ భవనం నిర్మించే సమయంలో ఒక నిండు ప్రాణం బలైన సంగతి ఆయన గుర్తు చేశారు. అలాంటి భవనాలు పట్టణంలో చాలా ఉన్నాయని అందులో అధికారుల మరణం ఏంటో అర్థం కావడం లేదని పేర్కొన్నారు 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ శివాలయం వీధిలోని సంగీత మొబైల్స్ భవనము అక్రమ కట్టడం అని సంవత్సరం నుండి అధికారుల దృష్టికి చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు తక్షణమే అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. సభ్యులు లేవనెత్తిన అక్రమ కట్టడాల అంశంపై అధికారులు మాట్లాడుతూ సత్వరమే చర్యలు తీసుకుంటామని అందుకు కౌన్సిల్ సభ్యులు అందరూ సహకరించాలని కోరారు. 2023 జనవరిలో ప్రారంభించిన మున్సిపల్ పెట్రోల్ బంకు నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పురపాలక సంఘానికి సుమారు 60 లక్షల రూపాయలు ఆదాయం లభించిందని అందుకు కారణమైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజుకి వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డికి ఆయన ప్రత్యేకతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీకి 60 లక్షల ఆదాయం రావడానికి సహకరించిన ఖాతాదారులకు పాదాభివందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ పెట్రోల్ బంక్ లో డీజిల్ పెట్రోల్ వినియోగించుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హెచ్పి పెట్రోల్ బంకులను ఇతర మున్సిపాలిటీలలో పనులు ప్రారంభించిన అవి పూర్తి చేయలేదని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశానికి స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పీవీ రమణయ్య తో పాటు అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు..

## కొప్పర్తి పారిశ్రామికవాడకు గూడ్సు రైళ్లు..

**రైల్వే సైడింగ్ కోసం 4.68 కోట్లతో టెండర్లు**



రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

కడప పట్టణ శివారులో అత్యంత వేగంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్న కొప్పర్తి పారిశ్రామికవాడకు గూడ్సు రైళ్ల కూడ వెళ్లేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొప్పర్తి పారిశ్రామికవాడలో భవిష్యత్తులో ఉత్పత్తులను గూడ్సు రైలు ద్వారా తరలించేందుకు ముందస్తుగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. అందులో భాగంగా ఎపిఐఐసి గతనెలలో కొప్పర్తి పారిశ్రామిక వాడలోకి రైల్వే సైడింగ్ పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు 4.68 కోట్ల వ్యయంతో టెండర్లు కూడ పిలిచింది. గతనెలాఖరు నాటికి టెండర్ల గడువు కూడ ముగిసింది. త్వరలో గుత్తేదారులను ఎపిఐఐసి ఖరారు చేయనుంది. పారిశ్రామికవాడలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా టిఎంసి ఏర్పాటు చేసింది. 7 వేల ఎకరాల భూములు కూడ పారిశ్రామికవాడకు అందుబాటులో ఉన్నాయి. 1500 ఎకరాలు వినియోగించుకొనేందుకు ఎలాంటి అడ్డంకులు కూడా లేవు. ఎలక్ట్రానిక్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్(ఇఎంసి) ఏర్పాటుకు 730 కోట్ల నిధులను కూడ కేటాయించారు. ఇప్పటికే వివిధ పనులు పారిశ్రామికవాడలో జరుగుతున్నాయి. మొబైల్ తయారు కంపెనీలు ఇక్కడకు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి. డిక్సన్ కంపెని ఇప్పటికే కొప్పర్తి పారిశ్రామికవాడను పరిశీలించి వెళ్లింది. తైవాన్ కంపెనీలు కూడ ఇప్పటికే మొబైల్ తయారి యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్చించారు. సోలార్ ప్యానల్ తయారీకి ఉపయోగించే ప్యానల్ తయారీకి ఈ సంస్థ ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కొప్పర్తి పారిశ్రామికవాడకు 24 గంటలు నీటిసరఫరా కోసం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌న ఉంచి 0.600 టిఎంసిల నీటిని తరలించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి మైదుకూరు మీదుగా కొప్పర్తిగా 112 కోట్ల వ్యయంతో భారీ పైపులైనును కూడ ఏర్పాటు చేసేందుకు ఎపిఐఐసి టెండర్ల ప్రక్రియను అక్టోబరులోనే పూర్తి చేసింది. మౌళిక సదుపాయాలు దాదాపు పూర్తిచేసే ప్రక్రియలో భాగంగా రైల్వే గూడ్సు రైళ్ల రాకపోకలకు కూడ రైల్వే సైడింగ్ ఏర్పాటుకు ఎపిఐఐసి టెండర్లు పిలిచిన నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకొంది.

## నతనడకన సాగుతున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులు



ఎర్రగుంట్ల, జనవరి 31 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న నిర్మాణం పనులు ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో నత్తనడకన సాగుతున్నాయి. మొత్తం జగనన్న కాలనీకి ముగ్గురే కాంట్రాక్టర్లు అవ్వడమే దీనికి ప్రధాన కారణం. అదికాక ఇప్పటి వరకు కొనసాగిన నిర్మాణ పనులు బేస్ మట్టం లెవెల్ స్థాయి వరకు మాత్రమే అధిక స్థాయిలో ఉన్నాయి. రూఫ్ లెవెల్ స్థాయిలో ఒక కాంట్రాక్టర్ మాత్రమే నిర్మాణాలను చేపట్టడం గమనార్హం. మిగతా కాంట్రాక్టర్లు లబ్ధిదారులు ఇచ్చిన 35000 కాకుండా బేస్ మట్టం బిల్లులు కూడా తీసుకొని ఇంకా పనులు చేయకపోవడం ఇక్కడ చర్చాంశమైన అంశం. కాంట్రాక్టర్లు తక్కువవడం లబ్ధిదారులు ఎక్కువ అవడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్మాణ విలువలు కూడా డొల్లగా ఉన్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. కాగా చిలంకూరు జగనన్న కాలనీ లేఔట్ వర్క్ ఇంకా స్టార్ట్ అవ్వలేదు. మొన్న ఈ మధ్యనే ఎర్రగుంట్లలో నిర్మాణాలు చేపడుతున్న ఓ కాంట్రాక్టర్ కి అక్కడి హౌసింగ్ ఏఈ అండదండలతో అగ్రిమెంట్లు చేసిన ఎర్రగుంట్ల, చిలమకూరు రెండు చోట్ల సకాలంలో పనులు చేయలేక కాంట్రాక్టర్ ఇబ్బంది పడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పనులు ఎప్పటికీ పూర్తవుతాయో అని ఒకవేళ ప్రభుత్వం ముందస్తు ఎలక్షన్లకు వెళితే మా పరిస్థితి ఏంటని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. హౌసింగ్ మరియు మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా అలసత్వాన్ని వీడి కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి పనులు సకాలంలో జరిగేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

### రాచమల్లు రవిశంకర్ రెడ్డి



మైదుకూరు, జనవరి 31 ప్రభాతవార్త :

ప్రమాదవశాత్తు మిద్దె మీద నుండి కింద పడ్డ వ్యక్తికి ఆర్థిక సహాయం అందించారు రాచమల్లు రవిశంకర్ రెడ్డి. మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేట మండలంలోని త్రిపురవరం (చియ్య పాడు) గ్రామానికి చెందిన మహానంది గారి వినోద్ కుమార్ రెడ్డి ప్రమాదవశాత్తు మిద్దె మీద నుండి క్రింద పడి తీవ్రంగా గాయపడ్డాడు, ప్రస్తుతం అతడు తిరుపతిలోని అమర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన రాచమల్లు రవిశంకర్ రెడ్డి గాయపడిన వారి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మంగళవారం ఉదయం అమర హాస్పిటల్ కి స్వయంగా వచ్చి వినోద్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50,000 వేలు నగదును వినోద్ తల్లికి అందించడం జరిగింది. మున్ముందు ఏ అవసరం వచ్చిన వారికి సహాయం చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని వారికి భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.

## అమృత నగర్ అభివృద్ధే తమ ధ్యేయం



ప్రొద్దుటూరు, జనవరి 31 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ అభివృద్ధి తమ ధ్యేయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిలు పేర్కొన్నారు మంగళవారం ఉదయం సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు గత టిడిపి పాలనకు జగన్ పాలనకు వ్యత్యాసాన్ని వివరిస్తూ ముందుకు సాగారు ఎలాంటి లంచాలు లేకుండా పారదర్శకంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందన్నారు ఇలాంటి ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి మాజీ మండల ఉపాధ్యక్షుడు రాజారాంరెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి వైసీపీ నాయకులు బండారు సూర్యనారాయణ రాయపరెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మురుకూటి సూర్యనారాయణరెడ్డికి మలేసియా విశిష్ట తెలుగు సేవా పురస్కార అంతర్జాతీయ అవార్డు



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :

మురుకూటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్ట్ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి మలేసియా విశిష్ట తెలుగు సేవా పురస్కార అంతర్జాతీయ అవార్డును మలేసియా తెలుగు సంఘం వారు అందించారు. మలేసియా సెలాంగర్ లోని క్లాంగ్ నగరంనందు మలేసియా తెలుగు సంఘం నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా క్లాంగ్ నగరం ఎం.పి. వై.బి. గంటబ్బిరావ్ వెర్మన్, మలేసియా తెలుగు సంఘం ప్రెసిడెంట్ డా. ప్రతాప్, ఛైర్మన్ సుబ్రమణ్యం చేతుల మీదుగా జనవరి 28 న ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి తాను చేసిన సేవా కార్యక్రమాలకుగానూ మలేసియా తెలుగు సంఘం గుర్తించి అంతర్జాతీయ అవార్డును అందజేయడం సంతోషదాయకం అని అన్నారు. మలేసియా వెళ్లినప్పుడు వారు చూపించిన ఆత్మీయ ఆదరణలు మరువలేనిదని అన్నారు. ఈ అవార్డు తనమీద ఇంకా బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ అవార్డు రావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కుష్ఠ వ్యాధిని ప్రరంభ దశలోనే గుర్తించాలి



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :

సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో బాగంగా స్వర కుష్ఠువ్యాధి అవగాహన ప్రచారం పట్టణంలోని భాకరాపేట వీధిలోని దర్గా వద్ద అవగాహన సమావేశము జరిగినది. ఈ సమావేశంలో అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ టిబి రోడ్డు వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ చర్మం పై స్పర్శ లేని రాగిరంగు మచ్చలు, చర్మం పొడిగా ఉండటం, కనుబొమ్మలు మరియు కను రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూత పడకపోవడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం వంటి లక్షణాలుంటే వెంటనే అత్యునత కేంద్రానికి వచ్చి పరిక్షలు చేయించుకోవాలన్నారు. ప్రారంభదశలోనే వ్యాధిని గుర్తించాలని తెలిపారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులను ఆదరించాలన్నారు. డిపిఎంఓ శివశంకరయ్య మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, ఎండిటి మందులు గురించి సచివాలయం కార్యదర్శులకు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్డ్ సొసైటీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, రెండవ సచివాలయం సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, ఆశాలు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

ముద్దనూరు, జనవరి 30 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మలు ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) సందర్శించనున్న కారణంగా ఇక్కడి ఏర్పాట్ల పరిశీలించేందుకు కలెక్టరు విజయరామరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ. మంగ్లవారం మధ్యాహ్నం ఇక్కడి పాఠశాల వద్దకు విచ్చేసి పరిశీలించి నట్లు అధికారులు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి హాజరైన ఈ కార్యక్రమానికి ముద్దనూరు తహసీల్దార్ వేంకటేశ్వర్లు, ఎంపిడిఓ వెంకట రమణారెడ్డి, మండల విద్యాశాఖాధికారి విజయ భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సుదాకర్, ముద్దనూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వైసిపీలు రాహువు,కేతువులు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి ధ్వజం



ప్రొద్దుటూరు, జనవరి 31 ప్రభాతవార్త :

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్సిరెడ్డి ఏపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం ధ్వజమెత్తారు. మంగళవారం ప్రొద్దుటూరులో జరిగిన హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలకు అచ్చేదిన్ బదులు చచ్చే దినాలు దాపురించాయని ఆందోళన వ్యక్తం చేశారు మోడీ దేశాన్ని అప్పుల కుప్ప చేశాడన్నారు 67 సంవత్సరాలు పాలించిన ప్రధాన మంత్రుల కాలంలో 46 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేయగా కేవలం 8 సంవత్సరాల లోనే మోడీ పాలనలో 109 లక్షల కోట్ల రూపాయల అదనపు అప్పు చేసిందన్నారు. నరేంద్ర మోడీ దేశంలోని నౌకాశ్రయాలు విమానాశ్రయాలు రైల్వే సంస్థలు అన్నింటిని అమ్మకానికి పెట్టారని నిప్పులు చెరిగారు. వంటగ్యాస్ పెట్రోల్ డీజిల్ ఎరువులు, నిత్యవసర సరుకుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవని ధ్వజమెత్తారు మోడీ పాలనలో ఆంధ్రప్రదేశ్ కు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయకపోవడం పోలవరం ప్రశ్నార్థకం చేయడం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను అమ్మాలని ప్రయత్నించడం ఇలా అనేక విధాలుగా మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని దుయ్యబట్టారు. ఈ మూడున్నర సంవత్సరకాలంలో జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా, అవినీతి, అరాచక, మద్యం, జూదం, డ్రగ్, బూతుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిందని విమర్శించారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తుందని నిప్పులు చెరిగారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించి తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు .ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, ప్రొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షుడు పూల నజీర్, లాజం, హుదూద్ ఖాన్, సైమన్, అల్లాబకాష్ , జిలాని భాష, రంగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నజీర్ అహ్మద్ బండి జకరయ్య మల్లెం విజయభాస్కర్, జోడు నాగరాజు, ప్రసాద్ గౌడ్, ఆరిఫ్ ఉల్లా , సుబ్రహ్మణ్యం శర్మ, అమర్, ఉత్తన్న, శివ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, నియోజకవర్గం అధ్యక్షుడు వంశీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

ముద్దనూరు, జనవరి 30 ప్రభాతవార్త :

ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ముద్దనూరు, కొండాపురం, మైలవరం మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, అంగన్వాడి సహాయకులు పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని, ముద్దనూరు ఐసిడిఎస్, సిడిపిఓ ముంతాజ్ బేగం తెలిపారు.ఈ మేరకు కొండాపురం మండలంలోని కే. బొమ్మేపల్లి గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు, అలాగే ఏటూరు గ్రామంలో అంగన్వాడి సహాయకురాలు పోస్ట్, అలాగే ముద్దనూరు మండలంలోని చిన్నదిద్దాల గ్రామంలో అంగన్వాడి సహాయకురాలు పోస్టు అలాగే ముద్దనూరు ఎస్సీ 2 లో అంగన్వాడి సహాయకురాలు పోస్టు, అలాగే మైలవరం మండలం, దొమ్మర నంద్యాల గ్రామంలో మినీ అంగన్వాడి కార్యకర్త పోస్టు లు ఖాళీగా ఉన్నట్లు సిడిపిఓ వివరించారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల ఒకటి నుంచి ఆరో తేదీ సాయంకాలం ఐదు గంటల వరకు, ముద్దనూరు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని సిడిపిఓ వివరించారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన డీసీహెచ్ఎస్ హిమాదేవి

### - కొత్తగా పోస్టింగ్ ఇచ్చినా బాధ్యతలు స్వీకరించని వైద్యులు

### - డ్యూటీలో చేరని డాక్టర్లపై చర్యలేవీ?



కమలాపురం, జనవరి 31, ప్రభాతవార్త:

కమలాపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని మంగళవారం డీసీహెచ్ఎస్ హిమాదేవి తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్‌ల వివరాలతో పాటు పలు రికార్డులను అలాగే కోవిడ్ ఐసోలేషన్ వార్డును పరిశీలించారు. డిసెంబరు నెలాఖరులో కూడా ఆకస్మిక తనిఖీ చేసిన ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితమే ఒక గైనకాలజిస్ట్‌ను బదిలీ చేశామని, ఆ డాక్టర్ ఇక్కడకు రావడానికి సముఖతగా లేరని గుర్తించామన్నారు. అదే క్రమంలో మిగిలిన ముగ్గురు పోస్టింగ్ వేసిన వారిలో ఒక జనరల్ మెడిసిన్, ఒక పిజిసియన్, ఒక అనస్థీసియా డాక్టర్లు ఉన్నారని అయితే వారు కూడా ఇంత వరకు బాధ్యతలు స్వీకరించలేదని తెలిపారు. ఇప్పుడు మరలా తనిఖీకి వచ్చి ప్రయోజనం ఏమిటో అర్థం కావడం లేదని ఆసుపత్రికి వచ్చిన పలువురు చర్చించుకోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శేఖర్, సునీల్, హతియా, ఉమా మహేశ్వరి, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో అంగన్‌వాడీ పోస్టులు

### - నిబంధనలు తుంగలో తొక్కి నియామకాలు

### - పైరవీలు, పచ్చ నోట్లే అర్హతలు

### - ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం..



కమలాపురం, జనవరి 31, ప్రభాతవార్త:

అన్ని అర్హతలు కలిగిన తమకు ఇవ్వకుండా రాజకీయ అధికారుల అండదండలతో, ధనవంతులకే కొలువులు ఇస్తారా అంటూ ప్రశ్నిస్తున్న పాలూరి దీప, కమలాపురం మండలంలోని ఐసీడీఎస్ కార్యాలయం వేదికగా అంగన్‌వాడీ కొలువులు అమ్ముకుంటున్నారని స్థానిక 15వ వార్డులోని పైడిమాన్ కాలనీకి చెందిన టీచర్ పోస్టును అర్హత కలిగిన వారికి కాకుండా అనర్హులకు ఇస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలోని అధికారులను ప్రశ్నించినా ఫలితం లేదని, కడప ఆర్డీవో ఐసీడీఎస్ పీడీని కలిసి వినతి పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని ప్రార్థించినా ఇవన్నీ దరఖాస్తుకు ముందే చూసుకోవాలని ఇప్పుడు తాము ఏమీ చేయలేమన్నారని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పూర్వాపరాలను పరిశీలించి నిజమైన అర్హత కలిగిన వారికి న్యాయం చేయాలని మీడియాతో పాలూరి దీప వేడుకున్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

### -విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి -ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి




రాయచోటి.జనవరి31 ప్రభాతవార్త

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టనంలో ఐకె పాఠశాలలో యూత్ ఐకాన్ వినయ్‌కుమార్ ఆద్వర్యంలో జరుగుచున్న ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డి పోటీలను శ్రీకాంత్‌రెడ్డి సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని సెమీ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. విద్యార్తులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. వినయ్‌కుమార్ క్రీడాకారుల ప్రోత్సాహానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గాలివీడు ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు, శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. పిఆర్‌టియు క్రమశిక్షణ సంఘం రాష్ట్ర అద్యక్షుడు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఓటమిని సవాళ్లుగా స్వీకరించి గెలుపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకె పాఠశాల అధినేత ఇర్షాద్, వీరాంజనేయులు, అమర్‌నాథరెడ్డి, ఓబులేషు, కరుణాకర్, లలితమ్మ, పిఈటి ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తిని తక్షణం అరెస్టు చేయాలి

### - ఓపీడీఆర్ డిమాండ్



రాయచోటి రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:

సంబేపల్లె మండలం దేవపట్లకు చెందిన మైనర్ బాలిక (14)ను కిడ్నాప్ చేసిన వ్యక్తిని తక్షణం అరెస్టు చేసి మైనర్ బాలికను తల్లిదండ్రులకు అప్పజెప్పాలని ప్రజాస్వామ్య కుల పరిరక్షణ సంస్థ (ఓపీడీఆర్) రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. మైనర్ బాలిక తల్లిదండ్రులతో కలిసి సోమవారం అంబేద్కర్ ప్లెక్సీ వద్ద ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవపట్ల హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన హేమంత్‌కుమార్(21) మాయ మాటలు చెప్పి ఈనెల 21న తీసుకెళ్లినప్పటికీ సంబేపల్లె పోలీసులు ఇప్పటి వరకు అతన్ని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన హేమంత్‌కుమార్ తప్పకుండా ఎవరో ఒకరితో ఫోన్ కాంటాక్ట్‌లో ఉండక తప్పదని తల్లిదండ్రులకు బంధువులకు తెలియకుండా మరి ఎక్కడో ఉండే అవకాశం ఉండదని ఈ కోణం నుంచి సంబేపల్లె ఎస్సై విచారణ జరగకుండా బాధితురాలి కుటుంబ సభ్యులనే దూషిస్తూ నేరస్థుడు కుటుంబాన్ని సరైన పద్ధతిలో విచారణ జరపలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని మైనర్ బాలిక ఆచూకీ కనుక్కొని నేరానికి పాల్పడిన మైనర్ బాలిక ఆచూకీ కొనుక్కొని నేరానికి పాల్పడిన హేమంత్‌కుమార్‌పై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ వడ్డెర విద్యా వంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతీ శంకర్, ఉపాధ్యక్షులు చెల్లారెడ్డయ్య, అన్నయ్య శ్రీరాములు మైనర్ బాలిక తల్లిదండ్రులు గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పట్ల ఆధికారులు తీరు మార్చుకోవాలి : యుటిఎఫ్



మండల ఆద్యక్షునిగా ఎన్నకైన గోపినాథ్

ఒంటిమిట్ట, జనవరి31 ప్రభాతవార్త:

ఆదికారులు పాఠశాలల సందర్శన ఉపాద్యాయులను భయాందోళనకు గురి చేయాలని ఉద్దేశంతో కాకుండా విద్యారంగాన్ని బలోపేతం చేసే ఉద్దశ్యంతో నిర్వహిస్తే స్వాగతిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబులు పేర్కొన్నారు. ఒంటిమిట్ట నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉపాద్యాయులకు రావలసిన పిఎఫ్, ఎపిజిఎల్ఐలను ఆడుగుతున్నరని వాటినుంచి దారి మళ్ళించేం దుకుగాను ఆకస్మిక తనీఖీలు ఆంటూ ఆందోళనలతో గురిచేయడం మంచిది కాదని, వీలైతే ప్రాథమిక విద్యారంగాన్ని చేసేందకు గాను పాఠశాలల వీలీనాన్ని ఆపి ప్రభుత్వ విద్యారంగానికి సహకరించాలని తెలిపారు. ఆనంతరం గౌరవ ఆద్యక్షలుగా ఎస్‌సిరాజుల్ల, మండల ఆద్యక్షుడుగా గోపినాథ్, సహ ఆద్యక్షలుగా సూర్యప్రకాష్, సుదామాదవి, ప్రదాన కార్యదర్శిగా మస్తాన్‌బాషా, ట్రెజరర్‌గా శివరామకృష్ణంరాజు, మండల కౌన్సిలర్లు వెంకటేష్, మహబూబ్‌ఖాన్, శ్యాంసుందర్, తిరుపాలు, ఆయ్యవారురెడ్డి, గ్రేస్ ప్రమీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులుపాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### - అన్నమయ్య జిల్లా వాల్మీకి సంఘం నేతల పిలుపు



రాయచోటి రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:

ఈనెల 12వ తేదీన అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లె పట్టణం బసినకొండ గ్రామం డ్రైవర్ల కాలనీ సమీపంలోని పుంగనూరు రోడ్డులో గల కనుమలో గంగమ్మ గుడి వద్ద నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ వాల్మీకి మహర్షి నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా వాల్మీకి సంఘం నేతలు చలపతి, కృష్ణప్పలు పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి భవన నిర్మాణ ప్రారంభోత్సవ సంఘం నేతలు మంగళవారం రాయచోటి పట్టణానికి వచ్చిన సందర్భంగా వాల్మీకి సంఘం నేతలను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు వాల్మీకి సంఘం అధ్యక్షులు గువ్వల యోగానంద బాబు (బుజ్జి బాబు), మండ్ల భక్తవత్సలం, మండ్ల రామాంజనేయులు, సంబేపల్లె రామయ్య, ఆంజనేయులు, నరేష్, రమేష్ తదితర నేతలను కలిసి నూతన భవన ప్రారంభ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా దాతలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి వాల్మీకి సంఘం నేతలు మండ్ల రూపేష్, గువ్వల నాగేంద్ర, మహేష్, శివ, తరుణ్, మండ్ల కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ కాలనీలోని స్మశాన వాటికలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం..



కడప కార్పొరేషన్, జనవరి 31, ప్రభాతవార్త:

మార్నింగ్ విజిట్‌లో భాగంగా మంగళవారం 46వ డివిజన్‌లో పారిశుధ్య కార్మికుల మస్టర్ పట్టికలను కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ తనిఖీ చేశారు. కార్మికులు విధులకు సమయానుసారంగా హాజరు కావాలని విధులలో నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. సచివాలయంలోని సెక్రటరీల హాజరు పట్టికను, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం 40, 47వ డివిజన్ కార్పొరేటర్లు బాలస్వామి రెడ్డి, పాకా సురేష్‌లతో కలిసి ఎస్‌బీఐ కాలనీల్లోని స్మశాన వాటికను తనిఖీ చేశారు. నీటి వసతితో పాటుగా ప్రహరీ గోడ చుట్టూ మొక్కలను నాటాలి. రోడ్డుకు ఇరువైపులా బెంచీలు ఏర్పాటు చేయాలి. స్మశాన వాటికలో కావాల్సిన మౌలిక వసతి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

## యువగళం యాత్రతో వైసీపీ గుండెల్లో రైళ్లు..

### - టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎంపీ సురేష్



కడప వైద్యవిభాగం, జనవరి 31, ప్రభాతవార్త:

నారా లోకేష్ యువగళం పాదయాత్ర మొదలైన రోజు నుంచి సీఎంతో సహా మంత్రులందరికీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ వైస్‌ప్రెసిడెంట్ ఎం.పి.సురేష్ విమర్శించారు. వైసీపీ మంత్రులు, నేతలు లోకేష్ పాద యాత్ర ఉనికి కోసం అని విమర్శించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండూ కళ్లు మీ సర్కార్‌లో అది జరుగుతుందా అని ప్రశ్నించారు. ప్రజలు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజల్లో ఆధరణ పెరిగిందని వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి గద్దం శ్రీనివాసులు, నగర కమిటీ కార్యదర్శి మునిగోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అద్దెకు మండల పరిషత్ గదులు సిద్ధం

### - మండల అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారాయణ రెడ్డి

బ్రహ్మంగారి మఠం, జనవరి 31 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ముందు భాగంలో ఉన్న మండల పరిషత్‌కు సంబంధించిన రెండు గదులు బహిరంగ వేలం ద్వారా అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని మండల అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో వెంగమునిరెడ్డి సమక్షంలో తన చాంబర్‌లో వారు మాట్లాడుతూ మండల పరిషత్ బిఆర్‌జిఎఫ్ నిధుల క్రింద 4 లక్షల రూపాయలు వ్యయంతో రెండు గదులను 2019 లో నిర్మించడం జరిగిందని, ఈ గదులు ఒక్కొక్కటి 1100 రూపాయలు అద్దె చొప్పున వచ్చే నెల 3న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. వేలం ద్వారా గదులను దక్కించుకోదలచిన వారు ఫిబ్రవరి 2న సాయంత్రం 5 గంటల లోపు ఎంపీడీవో కార్యాలయం నందు ఒక్కో గదికి 2 వేల రూపాయలు డిపాజిట్ చొప్పున నగదు రూపేణ, డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణ ఎంపీడీవో , బి.మఠం పేరున సమర్పించవలసి ఉంటుందని వారు తెలిపారు.

## బోరుబావి సీజ్



అధికారులు సీజ్ చేసిన బోరు దృశ్యం

పుల్లంపేట, జనవరి 31 ప్రభాతవార్త

పుల్లంపేట మండలం రంగంపల్లె రెవెన్యూ పొలంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా వేసిన 2 బోరుబావులను రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. సర్వేనంబరు 584, 587లోని ప్రభుత్వ భూమిలో ఈ బోరు బావులను ఆదివారం రాత్రి వేయడం జరిగింది. 2 రోజుల క్రితం ఈ బోరుబావులను తవ్వడానికి వచ్చిన రిగ్గులారీలను రెవెన్యూ అధికారులు మందలించి పంపించి వేసినట్లు రెవెన్యూ వర్గాల ద్వారా తెలిసింది. అయితే ఆదివారం రాత్రి ఎవరూ ఉండరని మరలా అదే రిగ్ లారీలను తెప్పించి రెండు బోర్లను వేయడం జరిగింది. విషయం తెలుసుకొన్న పుల్లంపేట రెవెన్యూ అధికారి తమ సిబ్బందిని పంపించడం, అక్కడ బోరు వేసి ఉండడంతో ఆ రెండు బోర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా బోరుబావులు తవ్వడంపై రెవెన్యూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బోరు తవ్విన లారీలపై తగు చర్యలు తీసుకుంటామని రెవెన్యూ వర్గాలు తెలిపాయి. అయితే ప్రభుత్వ భూముల్లో ఈవిధంగా బోరు బావులు తవ్వటం ఎంతవరకు సమంజసమని ఈ ప్రాంతవాసులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా రెవెన్యూ అధికారులను లెక్కచేయకుండా మండలంలో ప్రభుత్వ భూముల్లో చొరబడి స్వాధీనం చేసుకొంటూ ఎలాంటి అనుమతులు లేకుండా వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పలువురు పాల్పడుతున్నారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపితేగాని ఇలాంటి ఆక్రమణదారులు ఆక్రమణలను అరికట్టే అవకాశం ఉండబోదని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు.

## వీఆర్ఏలకు బయోమెట్రిక్ రద్దు చేయాలని జేసీకి వినతి



రాయచోటి రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:

వీఆర్ఏలకు బయోమెట్రిక్ రద్దు చేయాలని వీఆర్ఏల సంఘం (ఏఐటీయూ అనుబంధం) జిల్లా కన్వీనర్ అల్లా బకాష్, కో కన్వీనర్ భోగేశ్వరయ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఫయాజ్‌లు పేర్కొన్నారు. మంగళవారం గ్రామ సేవకుల సమస్యల మీద అన్నమయ్య జిల్లా జేసీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి నుంచి ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న గ్రామ సేవకులకు కనీస వేతనాలు అమలు చేయకపోగా రోజుకు నాలుగు పర్యాయాలు బయోమెట్రిక్ అంటే వచ్చే జీతం ఛార్జీలకు సరిపోతుందన్నారు. మా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. చనిపోయిన వారికి రూ.25వేలు ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామ సేవకులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవకులు రెడ్డన్న, శంకరయ్య, నాగరాజు, జబ్బార్ బాషా, రామచంద్ర, మల్లికార్జున మదార్ సాబ్‌లు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు వస్త్రాలు వితరణ -మొక్కలు నాటి సంరక్షించాలి

### - వాసవీ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరి దొంతంశెట్టి జయకుమార్



అనాధ వృద్ధులకు వస్త్రాలు వితరణ చేస్తున్న జయకుమార్ దంపతులు, ఆశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

బద్వేలు అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉన్న అనాధ వృద్ధులకు మంగళవారం వాసవీ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరి, జయ శిల్క్ శారీస్ యజమాని దొంతంశెట్టి జయకుమార్, సతీమణి శిరీష జన్మ దినోత్సవం పురస్కరించుకొని చీరెలు, పంచలు, టవళ్ళతో పాటు తినుబండారాలను వారి చేతుల మీదుగా వితరణ చేశారు. అనంతరం ఆశ్రమ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వాసవీ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరి దొంతంశెట్టి జయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే విధంగా కృషి చేయాలన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించిన వారవుతామని, తద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. అలాగే అనేక రకాలుగా ఆసరా కోల్పోయి ఆశ్రమాన్ని ఆశ్రయించిన అనాధ వృద్ధులకు తన సతీమణి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని వస్త్రాలు వితరణ చేయడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అనాధ వృద్ధుల పట్ల సహృదయంతో తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దొంతంశెట్టి యశశ్విని, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరుకాని వారిపై చర్యలు తప్పవు



కడప కార్పొరేషన్, జనవరి 31, ప్రభాతవార్త:

కడప భగత్‌సింగ్ నగర్ 45వ డివిజన్ అంగన్‌వాడీ కేంద్రం, యూపీహెచ్‌సీ కేంద్రం, సచివాలయం, భారత సింగ్ పార్క్‌ను కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ తనిఖీ చేశారు. అక్కడున్న మురికి గుంటలకు దోమల బెడద లేకుండా కిటికీలకు మెస్, ఫ్యాన్లు, లైట్లు అమర్చాలని సంబంధిత అధికారులకు తెలిపారు. విధులకు సక్రమంగా హాజరుకావాలని లేని ఎడల చర్యలు తప్పవని అంగన్వాడీ కేంద్ర సిబ్బందిని హెచ్చరించారు. యూపీహెచ్‌సీ నందు ఓపీ రిజిస్టర్ తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పేషెంట్స్‌తో కమిషనర్ ప్రవీణ్ చంద్ మాట్లాడారు. వైద్య సేవలు అందించాలని మెడికల్ ఆఫీసర్‌కు సూచనలు చేశారు. అనంతరం భగత్‌సింగ్ నగర్ సచివాలయానికి పరిశీలించారు. సెక్రటరీలు యూనిఫాం ధరించాలని సూచించారు. సిబ్బంది హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లు పరిశీలించారు. అదే విధంగా ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం ఉండకూడదని తెలిపారు. భగత్‌సింగ్ నగర్ పార్క్ నందు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని, టాయిలెట్లు, సానిటరీ పనులు పూర్తి చేయాలని, ఫౌంటైన్, ప్లే జోన్ సిద్ధం చేయాలని 20 నాటికి పార్క్ ప్రారంభం కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తేవాలి

### - ఏఆర్ డీ మొబైలేజేషన్ కార్యక్రమంలో ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జనవరి 31, ప్రభాతవార్త:

క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన మొబలైజేషన్ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పరిశీలన వాహనంపై వెళ్లి ఏఆర్ ప్లటూన్లను పరిశీలించారు. అనంతరం ప్లటూన్ల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాష్ట్రంలోనే జిల్లా పోలీసులకు మంచి పేరుందన్నారు. ఏఆర్ సిబ్బందికి ప్రతి ఏటా మొబలైజేషన్ కార్యక్రమం నిర్వహించి విధుల్లో నైపుణ్యం, ఫిజికల్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇందులో భాగంగానే యోగా, ధ్యానం గురించి ప్రత్యేక తరగతులు నిపుణులతో మొబిలైజేషన్‌లో నిర్వహించడం జరుగుతోందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరచుకోవాలని పలు మెళకువలు సూచించారు. ఫైరింగ్, డ్రిల్, కవాతు, మాబ్ కంట్రోల్, ప్రముఖులు బందోబస్తు తదితర విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించుకోవచ్చో దిశా నిర్దేశం చేశారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డీ మొబిలైజేషన్ పరేడ్‌ను క్రమశిక్షణతో చక్కగా చేశారని పరేడ్ కమాండర్ వీరేష్‌ను ఎస్పీ అభినందించారు. మొబిలైజేషన్ ప్రక్రియలో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, అసోసియేషన్ సభ్యులు ఆర్ఎస్సైలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోజిషియన్ సర్టిఫికెట్లపై విచారణ జరిపించాలి

సిపిఐ డిమాండ్

మదనపల్లె, జనవరి 31 ప్రభాతవార్త :




మదనపల్లె రూరల్ మండలం కోళ్ళబైలు, బికెపల్లి గ్రామాల్లో తహశీల్దార్ ఇచ్చిన పోజిషియన్ సర్టిఫికెట్లపై విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, సాంబశివలు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తహశీల్దార్ శ్రీనివాసులు చార్జ్ తీసుకొన్నప్పటి నుంచి కోళ్ళబైలు, బికెపల్లి గ్రామాల్లో ఇచ్చిన పోజిషియన్ సర్టిఫికెట్లుకాకుండా అనేక పనులు అవకతవకలు జరిగాయని అర్హులను వదలి అనర్హులకు అవినీతికి పాల్పడి పనులు చేశారని ఆరోపించారు. దీనిపై జిల్లాకలెక్టర్ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. పోజిషియన్ సర్టిఫికెట్లపై విచారణ జరిపించి విచారణ చేపట్టి అవినీతికి పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు.

## జవహార్‌నవోదయ ప్రిన్సిపాల్ కాసయ్య పదవీవిరమణ

మదనపల్లెక్రైం, జనవరి 31 ప్రభాతవార్త :



జవహార్‌లాల్‌నెహ్రూ నవోదయ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కాశయ్య మంగళవారం పదవీవిరమణ చేవారు. 2016లో ప్రిన్సిపాల్‌గా విద్యాలయంలో పదవిని చేపట్టడం జరిగింది. ఈ పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ అసిస్టెంట్ కమీషనర్ ప్రసాద్‌రావు, నవోదయ విద్యాలయ సమితి, అనంతపురం ప్రిన్సిపాల్ పి.నాగరాజు, మాజీ వైస్ ప్రిన్సిపాల్ రెడ్డప్పలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాశయ్యకు శాలువలతో సన్మానం చేశారు.

## జవహార్‌నవోదయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా పద్మావతి

మదనపల్లెక్రైం, జనవరి 31 ప్రభాతవార్త :



జవహార్ నవోదయ విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా పద్మావతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ కాసయ్య మంగళవారం పదవీవిమరణ చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైస్ ప్రిన్సిపాల్ పద్మావతిని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## ఉచిత క్యాన్సర్ వైద్యశాలకు అనూహ్యస్పందన

రామసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు పంచాయితీ కేంద్రంలో ఆర్యవైశ్య వాసవీకళ్యాణ మండపంలో ఉచిత క్యాన్సర్ వైద్యశాలను నిర్వహించారు. ఈ వైద్యపరీక్షలు నాగరాజుశాస్త్రీ ఆధ్వర్యంలో తిరుపతి స్విమ్స్ వైద్యశాల సిబ్బంది ఉచిత క్యాన్సర్ వైద్యవాలకు స్పందన లభించింది. ఈ శిబిరంలో దాదాపు 87మంది క్యాన్సర్ నిర్ధారణ పరీలు చేయించుకొన్నారు. ఈ శిబిరంలో కార్యదర్శి మునుస్వామినాయక్, సర్పంచ్ రమణమ్మ, ఇతర సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో శ్రీవిరూపాక్షమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట

పీలేరు, జనవరి 31 ప్రభాతవార్తః



మండలంలోని దొడ్డిపల్లె గ్రామం, బంగారువలస బలిజపల్లెలో భక్తిశ్రద్దలతో శ్రీవిరూపాక్షమ్మదేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి 11గంటల వరకు యోగ పూజ, మహాగణపతి హోమం, దుర్గా హోమం నవగ్రహ హోమం, శాంతిహోమం, కళా హోమం, పూర్ణాహుతి, అలంకారం, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు జరిగాయి, భక్తులకు గ్రామస్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. పూజా కార్యక్రమాలు పులిచెర్ల స్వామి శ్రీ శ్రీనివాస దీక్షితులు ఆద్వర్యంలో జరిగాయి. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సుంకర సరస్వతమ్మ, కష్ణ దంపతులు, విశ్రాంత ఉపాధ్యాయులు సుంకర ఎర్రయ్య, సుంకర శ్రీనివాసులు, రెడ్డి ప్రసాద్, వైసీపీ నాయకులు కంభం భాస్కర్‌రెడ్డి, నారె వెంకటరమణారెడ్డి, బలిజపల్లె గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## కోసువారిపల్లెలో స్వామి వారి పుష్పాభిషేకంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

తంబళ్లపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో కోసువారిపల్లెలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో పది రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు మంగళవారంతో వైభవంగా ముగిశాయి. ఉదయం స్వామి వారికి స్వపన తతిరుమంజనం భక్తులు మధ్య వైభవంగా నిర్వహించి తదుపరి టీటీడీ నుంచి తెప్పించిన పూలమాలికలతో స్వామి వారితో పాటు శ్రీదేవి, భూదేవీలకు పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు. టీటీడీ ప్రధాన అర్చకులు బృందం స్వామి శ్రీవేరి దేవేరులకు వైభవంగా పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మల్లయ్యకొండ హుండీ లెక్కింపులో ఆదాయం 8,12,570

తంబళ్లపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మల్లయ్యకొండ గత మహాశివరాత్రి సందర్భంగా నాటి నుంచి నేటి వరకు మహా శివుని ప్రధాన హుండీలో సోమవారం లెక్కించడం ఆనవాయితీ. మంగళవారం ఆలయ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఈవో రమణ, మల్లయ్య కొండ ఛైర్మన్ మల్‌రెడ్డి, అధికారి కొండకిట్ట ఆధ్వర్యంలో లెక్కింపు ప్రారంభించారు. ఈ లెక్కింపులో స్వామి వారి హుండీ ఆదాయం రూ.8,12,570 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో రమణ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, పంప్ ఆపరేటర్ ఈశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించండి

– సీహెచ్‌వో సుమతి

తంబళ్లపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మారుమూల గ్రామాల్లోని కుష్టు వ్యాధులు ముందస్తు జాగ్రత్తలు పాటించి తగు వైద్యం తీసుకుంటే వ్యాధి నయమవుతుందని కోసువారిపల్లె సీహెచ్‌వో సుమతి హితబోధ చేశారు. మంగళవారం ఆమె ఎంపీహెచ్‌వో రమణ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో స్పర్శ, కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలు కానీ వస్తే వెంటనే ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ విషయమై గ్రామంలో వైద్య సిబ్బందిచే అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఎస్ జాకీర్, ఆశా కార్యకర్త, యశోద, ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 10న జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ఎంపిడిఓ సురేష్‌బాబు

రామసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త :

ఈనెల 10న మదనపల్లెలోని బిటి కళాశాలలో ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాల ఆధ్వర్యంలో నిర్వహించే మెఘా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ సురేష్‌బాబు నిరుద్యోగ యువకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన చెంబుకూరులోని సచివాలయంలో మునుస్వామినాయక్ ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ఈమెఘాజాబ్‌మేళాలో 400వాంచలకు పైగా సాఫ్టేవేర్ కంపెనీల్లో పని చేసేందుకు 10వ తరగతినుంచి ఇంజనీరింగ్, డిగ్రీ తదితర చదువులు చదివిన నిరుద్యోగులకు ఈ అవకాశం కలదన్నారు. కావున ప్రతి విద్యార్తి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మిట్స్ అసిస్టెంట్ ప్రొపెసర్‌కు డాక్టరేట్

కురబలకోట, జనవరి 31 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొపెసర్‌కు డాక్టరేట్ పట్టాను పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈయన కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొపెసర్‌గా పనిచేస్తున్న ఆర్.కిరణ్‌కుమార్‌కు చెన్నైలోని వెల్టెక్ యూనివర్శిటి నుంచి డాక్టరేట్ పట్టాను పొందారని తెలిపారు. మోడలింగ్ అండ్ సిములేషన్ ఆఫ్ హెటేరో స్ట్రిక్కర్‌స్కాటీ బారియర్ మొస్పేట్‌ఫర్‌లో పవర్ అప్లికేషన్స్ అను అంశంపై చేసిన పరిశోదనలకు గానూ డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు తెలిపారు. కిరణ్‌కుమార్‌ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్, విభాగాదిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందినలు తెలిపారు.

## జాతీయ రహదారి కోసం భూములు కోల్పోతున్న నిర్వాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీషా పీఎస్

పీలేరు, జనవరి 31 ప్రభాతవార్తః



మదనపల్లె- తిరుపతి జాతయ రహదారి కోసం భూములు కోల్పోతున్న నిర్వాసితులతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ సమావేశమైయ్యారు. నిర్వాసితులు కొంత మంది ఇంటి స్థలాల కోసం భూమి కొనుగోలు చేశామని ఎక్కువ ధరలు పెట్టి భూమి కొన్నామని నష్టం లేకుండా చూడాలని కలెక్టర్ దష్టికి తీసుకుపోవడంతో స్పందించిన కలెక్టర్ భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయంలో భూమికి సంబంధించిన పత్రాలు అందజేస్తే పూర్వాపరాలను పరిశీలించి నిర్వాసితులకు తగు న్యాయం చేస్తామని తెలిపారు.

## దొంగతనం కేసులో సంవత్సరం జైలు శిక్ష

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 31, ప్రభాతవార్త:

దొంగతనం కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష విధించారు. రాజుపాలెం మండలం గోపాయిపల్లె గ్రామానికి చెందిన భీరం వెంకటేశ్వరరెడ్డి కోర్టు వాయిదా నిమిత్తం తన గ్రామం నుంచి ప్రొద్దుటూరుకు 2019అక్టోబరు 24న బయలుదేరి వెళ్త తనతో పాటు రూ.2.20లక్షలు బ్యాంక్‌లో డిపాజిట్ చేసేందుకు వెళ్లాడు. మార్గమధ్యలో చోరీకి నగదు గురికావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి శ్రీకాళహస్తికి చెందిన వెంకటగిరి రాజ, సుబ్రమణ్యంలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి దొంగలించిన సొత్తు రికవరీ చేసి ముద్దాయిలను రిమాండ్‌కు తరలించారు. ప్రొద్దుటూరు కోర్టు నందు దాఖలు చేసిన కేసులో సాక్షులను ప్రొద్దుటూరు టుటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం ఆధ్వర్యంలో కానిస్టేబుల్ విజయరామరాజు సకాంలో రాజశ్రీ కోర్టు నందు సాక్షులు హాజరు పరిచి ట్రైల్ జరిగిన తరువాత కేసులో వెంకట గిరి రాజపై కేసు రుజువు కావడంతో ప్రొద్దుటూరు 1ఏజేఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ హారిక ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు. ఈ కేసులో ఫిర్యాదు తరుపున ప్రభుత్వ పీపీ లావన్య వాదించారు.

## కుష్టు రహిత నివారణగా మూడిండ్లపల్లె గ్రామం

దువ్వూరు, జనవరి 31, ప్రభాతవార్త:



మండలంలోని మూడిండ్లపల్లె గ్రామ పంచాయతీలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మూడిండ్లపల్లె గ్రామ పంచాయతీలోని రామసాయినగర్, చిన్నబాకరాపురం గ్రామాల్లో ఇప్పటి వరకు కుష్టు వ్యాధి గ్రామస్థులు ఎవరూ లేరని ముందు కూడా లేకుండా వైద్యసిబ్బందితో చర్యలు తీసుకుంటామన్నారు. కుష్టురహిత గ్రామ పంచాయతీగా మూడిండ్లపల్లె పంచాయతీని గుర్తించడం విశేషమన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు మెస్ ఛార్జిలు పెంచాలి

ఎబివిపి నిరసన

రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ ఛార్జిలను పెంచాలని ఎబివిపి డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎబివిపి జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఎబివిపి నేతలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు మెస్ ఛార్జిలను పెంచకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తామని సిఎం హామి ఇచ్చి విస్మరించారన్నారు. కరోనా తర్వాత నిత్యావసర సరకుల ధరలు భారీగా పెరిగాయని, మెస్ ఛార్జిలను మాత్రం సవరించలేదన్నారు. కాస్మొటిక్స్ ఛార్జిలను యేడాదిగా ఇవ్వడంలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజాద్, నగర కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పురుటినొప్పులు తాళలేక గర్బిణీ మృతి

రామసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త :



మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో సోమవారం రాత్రి ఓ గర్బిణీ మృతి చెందింది. రామసముద్రం మండలం పెద్దకురవపల్లె పంచాయితీ మట్లవారిపల్లెకు చెందిన రెడ్డి శేఖర్ భార్య పుష్ప(26) కురబలకోట మండలం అంగళ్ళు సమీపంలోని విశ్వ కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తున్నారు. పుష్ప 9నెలల గర్బవతి కావడంతో సోమవారం రాత్రి పురిటినొప్పులు రావడం జరిగింది. దీంతో కుటుంబసభ్యులు మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ బీపి, పల్స్‌రేటు పడిపోయి, హార్ట్‌బీట్ తగ్గిపోవడంతో కోమాలోకి వెళ్ళిపోయింది. ఈ క్రమంలో అక్కడి వైద్యులు స్థానిక మరో ప్రైవేటు ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. పుష్పకు నాలుగేళ్ళ బాలిక ఉంది. ఇప్పుడు రెండవ కాన్పులో మరణించడంతో బాధిత కుటుంబంలో విషాదం అలుముకొన్నాయి. సమాచారం అందుకొన్న కళాశాల నిర్వాహకులు విశ్వం ప్రభాకర్‌రెడ్డి సహచర అధ్యాపకులు, విద్యార్థులు, పెద్దసంఖ్యలో ఆసుపత్రికి చేరుకొని, బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం రెండవ పట్టణ పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## శ్రీహరి డిగ్రీ కాలేజీలో ఘనంగా సైన్స్ ఫేర్

కడప ఎడ్యుకేషన్, జనవరి 31, ప్రభాతవార్త:



శాస్త్రీయ విజ్ఞానానికి ప్రతిరూపాలు సైన్స్ ఫేర్ కార్యక్రమాలు. ప్రతి విద్యార్థి పుస్తకాలతో పాటు సమాజాన్ని సమాజంలో జరిగే సంఘటనలు గురించి మరియు తల్లి దండ్రుల గురించి చదవాలని జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆ కాలేజీలో ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఎనిర్వహించారు. కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మరియు ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి. 2, 3వ సంవత్సరం చెందిన సైన్స్ విద్యార్థుల చేత సైన్స్‌కు సంబంధించిన ప్రాజెక్టులు తయారు చేసి ఫేర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సైన్స్ ఫేర్ కార్యక్రమాలు విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి విద్యార్థులను పరిశోధనలు మరియు శాస్త్రవేత్తలుగా నడిపించడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. తల్లిదండ్రుల గురించి చదవాలని తద్వారా ఒక ఉన్నత లక్ష్యం చేరుకుంటారని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సమావేశంలో కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి గడిచిన 10 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరి

– మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, జనవరి 31, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామంలో రబీలో పంట నమోదు చేసుకున్న రైతులతో ఈకేవైసీ ప్రక్రియను మండల వ్యవసాయాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా బయోమెట్రిక్ పద్ధతిలో వేలు వేసి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. పంట నష్ట పరిహారం, బీమా తదితర ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈకేవైసీ చేయించాలని తెలిపారు. అలాగే పంటల్లో చీడ పీడలు ఆశించినట్లయితే తమ దృష్టికి తీసుకొని వస్తే సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు రామ్‌సుందర్‌రెడ్డి, గ్రామ రైతు సోదరులు వెంకట సుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, సుబ్బారెడ్డి, రవిశంకర్, అలాగే రైతు సోదరులు పాల్గొన్నారు.

## రాముని అవరాతంలో జనార్ధనస్వామి

రామసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త :



రామసముద్రం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ జనార్ధనస్వామి ఉత్సవాల్లో భాగంగా నాల్గవరోజు స్వామివారు భక్తులకు రాముని అవతారంలో దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ అర్చకులు తోమాల సేవ. ఉంజలసేవ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రిపూట ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా హరికథ కాలక్షేపం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేఖర్‌బటర్‌లు భక్తులు పాల్గొన్నారు.

## రామసముద్రంలో సినిమా షూటింగ్

చూపరులను ఆకట్టుకొంటున్న నటుడు

రామసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త :



రామసముద్రం మండల పరిధిలో సినిమా షూటింగ్ గత రెండు రోజులుగా జరుగుతుండడంతో చిత్ర షూటింగ్‌ను చూడడానికి ప్రజలు తండోప తండాలుగా వస్తున్నారు. ప్రముఖ నటుడు శివరాజకుమార్, హీరోయిన్స్ ప్రియాఆనంద్, నిశ్విక, ప్రభుదేవా, తనికెళ్ళభరణి, రవిశంకర్ తదితర నటులతో చిత్ర షూటింగ్ జరుగుతోంది. రామసముద్రం మండలంలోని కర్నాటక బార్డర్ వద్ద మంచి లోకేషన్‌లు ఉండడంతో ఈ చిత్ర దర్శకులు షూటింగ్‌కు అనువైన ప్రదేశంగా కనుగొని తీస్తున్నట్లు పేర్కొన్నారు. హీరో శిరాజకుమార్ మాట్లాడుతూ ములబాగల్, రామసముద్రం మండలాల్లో సినిమా షూటింగ్ లోకేషన్లు బాగున్నాయని, మాకు, మాచిత్ర షూటింగ్‌కు అవణి గ్రామ ప్రజలు అన్ని విధాల సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏదిఏమైనా గ్రామీణ ప్రాంతాల్లో చిత్ర షూటింగ్ నిర్వహిస్తున్నారంటే గ్రామీణులు పదేపదే చూస్తూ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## ఫిబ్రవరి 4న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

– ఎన్‌వైకే జిల్లా యువ అధికారి మణికంఠ

కడప వైద్యవిభాగం, జనవరి 31, ప్రభాతవార్త:

ఫిబ్రవరి 4వ తేదీన జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ టోర్నమెంట్‌ను నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో వివిధ రకాల క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలను, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9398391912 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

## గిరిజనులకు భూములు పంచివ్వాలి

ఓబులవారిపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఎస్సీలకు సెంటు భూమి లేని వారికి భూమిని పంపిణీ చేయాలని మండల కార్యదర్శి నాగమ్మ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ పీర్‌మున్నీకి వినతిపత్రం ఇచ్చి నిరుపేదలైన వారికి వ్యవసాయ భూములు ఇవ్వాలని సూచించారు. అన్ని విధాలా పేదలను అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు పంచివ్వాలని ఆమెను కోరారు. స్థానిక పేదలు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యుల నిర్లక్ష్యంతో ఆవు మృతి

రాయచోటి రూరల్, జనవరి 31, ప్రభాతవార్త:



పశువైద్యుల నిర్లక్ష్యంతో వేలాది రూపాయలు విలువ చేసే పాడి ఆవు మృతి చెందిందని సంబంధిత రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రాయచోటి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, బీఎస్పీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యుగంధర్‌లు డిమాండ్ చేశారు. మంగదళవారం స్థానిక జేడీ కార్యాలయం ఆవరణలో మృతి చెందిన ఆవును పరిశీలించారు. రైతు అమర్‌నాథ్ నాయుడుతో కలిసి వారు మాట్లాడుతూ సంబేపల్లె మండలం గుట్టపల్లి గ్రామ పరిధిలోని మల్లువారి పల్లెకు చెందిన రైతు పశువు గత పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అందుకు సంబంధించిన ప్రభుత్వ పశువైద్యాధికారులు అటువైపు చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రైవేటు వైద్యున్ని సంప్రదించి వవైద్యం అందించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు.

## క్రికెట్ స్టేడియంపై ఉన్న శ్రద్ధ అంబేద్కర్ భవన్‌పై లేదు

– తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు

కడప వైద్యవిభాగం, జనవరి 31, ప్రభాతవార్త:



కొత్త రిమ్స్ సమీపంలో డా.బీఆర్ అంబేద్కర్ భవన్‌ను మంగళవారం తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు ఆద్వర్యంలో పార్టీ రాష్ట్ర నాయకులు విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బాలదాసు మాట్లాడుతూ భవన సమావేశ మందిర నిర్మాణం కొరకు సుమారు 4 ఎకరాల స్థలంలో రూ.3కోట్లతో నిర్మించాలని 2013లోనే అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అనుమతులు మంజూరు చేశారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత నిర్మాణం కొరకు 2015లో టెండర్లు పిలవడం అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.3కోట్లను రూ.5కోట్లకు మంజూరు చేయడం వల్ల నిర్మాణం పనులు జరిగాయని తెలిపారు. తరువాత రివైజ్డ్ ఎస్టిమేట్లో రూ.7కోట్లకు పెంచారని 2019లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అయిన తరువాత భవన నిర్మాణంపై శ్రద్ధ కనపరచకపోవడం కాంట్రాక్టర్కు బిల్లులు నిలిపివేయడం ద్వారా జిల్లా విద్య సాంఘిక సంక్షేమ మౌలిక వసతులు కల్పన ఇంజినీరింగ్ శాఖ వారు తగిన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా సీఎం ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తూ నిర్మాణ పనులు జరగకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంచిందన్నారు. ఇప్పటికైనా అంబేద్కర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేయాలని బాలదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, మాసాపేట శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా

కడప వైద్యవిభాగం, జనవరి 31, ప్రభాతవార్త:



ఏపీజీబీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఈపీఎఫ్ పెన్షన్ పునరుద్ధరణ మరియు పీఎఫ్ నిధులు చెల్లించుట గురించి మంగళవారం ఈపీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి జి.శివశంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి రిటైర్ అవుతున్న ఏపీజీబీ విశ్రాంత ఉద్యోగులకు మరియు కొత్త ఫ్యామిలీ పెన్సనర్లకు రావాల్సిన పీఎఫ్ నిధులు మరియు పెన్షన్ చెలల్లింపులను పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం వారు పూర్తిగా నిలిపి వేశారన్నారు. ఈ నేపథ్యంలో మా బ్యాంక్ యాజమాన్యం వారిని మరియు పీఎఫ్ కార్యాలయం వారిని తక్షణమే తగు చర్యలు తీసుకోవాలల్సిందిగా కోరారు. తక్షణమే మా బ్యాంక్ పెన్షన్ ఫండ్ ట్రస్ట్‌కు బదిలీ చేయాల్సినదిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఇదే పరిస్థితులు కొనసాగితే ఆత్మహత్యలే శరణ్యమన్నారు. పొదుపు చేసిన ఈ మొత్తాల చెల్లింపులో జాప్యం ఏమాత్రం సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

– రాయలసీమ విద్యార్థి యువజన సంఘం

కడప ఎడ్యుకేషన్, జనవరి 31, ప్రభాతవార్త:




3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కడప నగరంలోని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో జిల్లా మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్ర కార్యదర్శి కె.శంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 22, 23 తేదీల్లో 2 రోజుల పాటు జిల్లా మహాసభలను కడప నగరంలో నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు. ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం జరుగుతుంది. విద్యారంగంలో వస్తున్న సమస్యలపై, రాయలసీమ ప్రాంతం, మన జిల్లా సమస్యలపై చర్చించడం జరుగుతుంది. ఎన్నికల హామీలు, ఉక్కు పరిశ్రమ నిర్మాణం, నూతన జాబ్ క్యాలెండర్, పెండింగ్‌లో ఉన్న మెస్. కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయాలన్నారు. ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి. జీవో నంబరు 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు శివ, సోయల్, నగర సహాయ కార్యదర్శి నాయక్, నగరఉపాధ్యక్షుడు కార్తీక్ పాల్గొన్నారు.

## భారత సుప్రీం కోర్టు సంచలనాత్మక నిర్ణయం

**- బి.అశోక్ కుమార్ హైకోర్టు అడ్వకేట్,**

బద్వేలు లీగల్, జనవరి 31 ప్రభాతవార్త :

ఇటీవల రహదారులపై మరియు జాతీయ రహదారులపై జరుగుతున్న అనేక ప్రమాదాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. వివరాలలోకి వెళితే రహదారులు మరియు జాతీయ రహదారులపై అదే విధంగా వంతెనలపై ఏలాంటి ధాన్యం ఆరబోసి వాహన చోదకులకు, వాహనాలకు అడ్డంకిగా ఏర్పాటు చేయబోవు సంబంధిత రైతులపై కేసు నమోదు చేయడంతో పాటు, 10 వేల రూపాయల వరకు జరిమానాను కూడా విధించడం జరుగుతుందని, ఈ జరిమానాను సంబంధిత శాఖ విధిస్తుందని, ఈ నేపథ్యంలో రహదారులపై ధాన్యం ఆరబోసిన ధాన్యం వలన రోడ్డు ప్రమాదంలో వాహనదారులు ప్రమాదవశాత్తు మరణించినను లేక శాశ్వత అంగ వైకల్యం చెందిననూ వాహనానికి సంబంధించిన బీమా డబ్బులు బాధిత వ్యక్తులకు అందజేయబడవనియు, ప్రమాదానికి కారకులైన రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదానికి కారకులైన రైతుల నుండి 10 లక్షల రూపాయలు మొదలు 20 లక్షల రూపాయలు వరకు ఆస్థిని జప్తు చేసి బాధిత ప్రమాద వ్యక్తులకు అందజేస్తారు. అన్నదాతలు ఇలాంటి ఇబ్బందులు కలిగే సంఘటనలకు కారణమైన రహదారులు మరియు జాతీయ రహదారులపై ధాన్యం ఆరబోయకుండా జాగ్రత్తగా ఉండాలని భారత అత్యున్నత ధర్మాసనం ఓ వ్యాజ్యం విషయంలో అన్నదాతలకు సూచించింది. అదే విధంగా సంబంధిత శాఖ అధికారులకు ఈ సంఘటనలు తీవ్రమైన పరిణామాలని, వీటిపై దృష్టిపెట్టక పోవడం శోచనీయం అని అధికారులను మందలించింది. ఈ విషయం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థాన అడ్వకేట్ బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## శ్రీకోదండ రామాలయంలో నాలుగు రోజుల పాటు ఆధ్యాత్మిక పోటీలు

కడప కార్పొరేషన్, జనవరి 31, ప్రభాతవార్త:



శ్రీకోదండ రామాలయం 23వ వార్షికోత్సవాలను ఈ ఏడాది నాల్గు రోజుల పాటు విభిన్న రీతిలో భక్తి భావనలు పెంచేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శ్రీకోదండ రామ ఆలయ ధర్మకర్త వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీకోదండ రామాలయంలో పాత్రికేయుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలయం ప్రారంభ కాలం నుంచి నిత్య అర్చనలు, అభిషేకాలు, పూజలతో సాదు సత్పురుషుల సత్సంగములు నిర్వహించారు. హిందూ ధార్మిక సంస్థల కార్యక్రమాలు, హోమాలు సంప్రదాయ నృత్యాలు, భజనలు, అన్నమయ్య సంకీర్తనలు, పండగలకు సంప్రదాయ బద్ధంగా నిర్వహించినట్లు గుర్తు చేశారు. 8 నుంచి 11వ తేదీ వరకు నాల్గు రోజుల పాటు ఆధ్యాత్మిక పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. విద్యార్థులకు, మమిళలకు, పురుషులకు, దార్మిక పోటీలు ఉంటాయని తెలిపారు. మహిళలకు రంగవల్ల పోటీలు, సినీ భక్తి సంగీత పోటీలు, బాల బాలికలు వేషధారణ పోటీలు మహిళలకు బాల బాలికలు వేషధారణ పోటీలు, మహిళలకు సరదా పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ముకుందరెడ్డి, విశ్వనాథరెడ్డి, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, వెంకటరమణ, మల్లికార్జునరెడ్డి, వసంతకుమారి, మంజుల సత్యవతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీషిర్డీ సాయిబాబా ప్రథమ వార్షికోత్సవం

– పూజల్లో పాల్గొన్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, జనవరి 31, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం చిన్న దుద్యాల (కొట్టాల) గ్రామంలో ఉన్న శ్రీ షిర్డీ సాయి బాబా దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు కొండారెడ్డి పిలుపు మేరకు వార్షికోత్సవం కార్యక్రమంలో జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, బాబు, భాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి, కేశవరెడ్డి, పెద్ద మాబు, రామ సుబ్బయ్య, సత్తార్, రామకృష్ణారెడ్డి, నాగేంద్ర, లక్ష్మీ నారాయణ, శేఖర్, పెద్ద ఆంజనేయులు, కరుణాకర్‌రెడ్డి, సుమన్, ప్రసాద్, సతీష్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అర్హత గలవారందరికీ సంక్షేమ పథకాలు

దువ్వూరు, జనవరి 31, ప్రభాతవార్త:



సీఎం జగన్ పరిపాలనలో అర్హత గల వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. ఆయన వెళ్లే దారిలో నాయీ బ్రాహ్మణుల దుకాణాలుండగా వారికి జగనన్న చేదోడు పడిందా లేదా అని కనుకున్నారు. తమకు రూ.10వేలు జమ అయిందని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయన్నారు. గ్రామంలో అభివృద్ధి కనపడుతోందని అందులో భాగంగా కోట్లాది రూపాయలతో నాడు–నేడు కింద పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామానికి అవసరమైన గ్రామ సచివాలయం, రైతు భరోసా, హెల్త్ క్లినిక్‌లు వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తున్నామన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో కొందరు సిమెంటు రోడ్లు వేయాలని కోరగా సచివాలయ పరిధిలో రూ.20లక్షలు మేర నిధులు కేటాయిస్తామని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దారు షఫీ, ఇతర మండల స్థాయి అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు సంక్షేమానికి పెద్దపీట

– జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జనవరి 31, ప్రభాతవార్త:



జిల్లాలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది వారి కుటుంబాలకు ఎటువంటి ఆదప కలిగినా తాను అండగాఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక పోలలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏపీ పోలీస్ అధికారుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ డైరీ–2023ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పోలీసు సిబ్బందికి ఉపయోగపడే ప్రభుత్వ ఉత్తర్వులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ మరియు శాఖాపరమైన సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని ఈ డైరీ ద్వారా సిబ్బందికి అందజేయడంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులను అభినందించారు. గత సంవత్సరంలో జిల్లా పోలీసులు సాధించిన విజయాలను స్పూర్తిగా తీసుకొని ఈ నూతన సంవత్సరంలో కూడా రెట్టింపు ఉత్సాహతో విధులు నిర్వర్తించి ప్రజలకు విలువైన, నాణ్యమైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఏఆర్ డీఎస్పీ రమణయ్య, డీపీవో ఏఓ జ్యోతి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

## రవిశంకర్‌కు డాక్టరేట్ ప్రధానం

రైల్వేకోడూరు రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేటకు చెందిన రవిశంకర్‌కు జెఎన్‌టియుకె యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ట్రెనింగ్ విభాగంలో నిపుణుల బృందం ద్వారా తనకు డాక్టరేట్ లభించిందని తెలిపారు. డాక్టరేట్ రావడం పట్ల ఆయన మిత్రులు దినేష్‌రెడ్డి, అనంతరాజుపేట గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## స్పందన అర్జీపై సబ్‌కలెక్టర్ పరిశీలన

పుల్లంపేట, జనవరి 31 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం అనంతసముద్రం గ్రామం సర్వేనంబరు 962లో ప్రభుత్వ భూమిని పట్టా మంజూరు చేయాలని స్పందనలో కోరిన అర్జీదారుని పిలుపు మేరకు రాజంపేట సబ్‌కలెక్టర్ అహ్మద్‌ఖాన్ మంగళవారం ఆ సర్వేనంబరును పరిశీలించారు. అనంతసముద్రం పంచాయతిలో పుల్లారెడ్డిపల్లె దళితవాడకు చెందిన వ్యక్తి స్పందనలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తహశీల్దారు నరసింహకుమార్ తెలిపారు. ఆ మేరకు తహశీల్దారు, సిబ్బంది సబ్‌కలెక్టర్ వెంట వెళ్లి భూపరిశీలన కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే పుత్తనవారిపల్లె గ్రామంలో సర్వేనంబరు 41–2లో 27 సెంట్లకు సంబంధించిన విషయంలో ఆ స్థలాన్ని సబ్‌కలెక్టర్ పరిశీలించినట్లు తహశీల్దారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సబ్‌కలెక్టర్ వచ్చి ఈ ప్రభుత్వ గ్రామకంఠం సంబంధించి వివాదంలో ఉన్న స్థలాన్ని పరిశీలించి వెళ్లినట్లు తహశిల్దారు నరసింహకుమార్ తెలియజేశారు. ఈ స్థలాన్ని బస్టాండ్‌కు, గ్రంధాలయానికి ఇవ్వనున్నట్లు తహశిల్దారు పంపిన ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయిలో పుల్లారెడ్డిపేట విద్యార్థుల ప్రతిభ

దువ్వూరు, జనవరి 31, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో మండలం నుంచి చరణ్, చెన్నకేశవ, కవితలు పతకాలు సాధించారని పాఠశాల హెచ్‌ఎం అహల్యాబాయ్ తెలిపారు. అండర్–17 విభాగంలో విద్యార్థులు చరణ్ ద్వితీయ స్థానం, 14వ విభాగంలో చెన్నకేశవ, కవితలు తృతీయ స్థానాలు సాధించారన్నారు. రాష్ట్ర స్థాయి రోప్ సిట్టింగ్ పోటీలో తమ విద్యార్థులు పతకాలు సాధించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే న్యాయవిజ్ఞాన సదస్సులు

రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త



ప్రజలకు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకే గ్రామాల్లో కూడ న్యాయవిజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని రాజంపేట సీనియర్ సివిల్‌జడ్జి సరస్వతి అన్నారు. మంగళవారం రాజంపేట మండల లీగల్ సర్వీసెస్ అథారటి ఆధ్వర్యంలో పెద్దకారంపల్లె గ్రామ సచివాలయంలో ఆమె సమావేశం నిర్వమించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలు న్యాయపరమైన హక్కులు, సర్వీసులు, ఉచిత న్యాయం అందించేందుకు లీగల్ సర్వీసెస్ అందుబాటులో ఉంటుందన్నారు. బాలకార్మిక చట్టాలపై ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపిటిసి వరదరాజులు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, న్యాయవాదులు, లీగల్‌సర్వీసెస్ అథారటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'వార్త'కు స్పందన

## రాజంపేట మున్సిపాలిటి స్థలాలను పరిశీలించిన సబ్‌కలెక్టర్

రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త



రాజంపేట మున్సిపాలిటికి సంబంధించిన విలువైన ఆస్తులను సబ్‌కలెక్టర్ అహ్మద్ ఖాన్ మంగళవారం పరిశీలించారు. 'వార్త' దినపత్రికలో సోమవారం 'రూ.కోట్ల విలువైన మున్సిపాలిటి ఆస్తులు అన్యాక్రాంతం' శీర్షికన వార్త ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ వార్త కథనంపై సబ్‌కలెక్టర్ వెంటనే మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డిని తన కార్యాలయానికి పిలిపించుకొని మాట్లాడారు. విలువైన స్థలాల గురించి ఆరా తీశారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని సుద్దగుంతలు, ఇతర ప్రాంతాల్లోను, ఊటుకూరులోని 14 ఎకరాల స్థలాన్ని సబ్‌కలెక్టర్ పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. సమగ్ర సర్వే చేసి ఆస్తులను పరిరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశిల్దారు శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ డిఇఇ ఈశ్వర్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ నారాయణమ్మ, ఎంఆర్ఐ రాజేష్ పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

లక్కిరెడ్డిపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:



2022–23 మార్చిలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మచి ఫలితాలు సాధించాలని ఏఎస్‌డబ్ల్యూఓ రఘురామయ్య పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం లక్కిరెడ్డిపల్లెలోని ఎస్సీ 1, 2 బాలుర, బాలికల వసతి గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పిల్లలకు భోజనాలు వడ్డించాలని అలాగే ప్రభుత్వం అందిస్తున్న నోటు పుస్తకాలు అందరికీ అందజేయాలని వార్డెన్లకు సూచించారు. అలాగే ప్రభుత్వం పదో తరగతి విద్యార్థుల పైన ప్రత్యేక దృష్టి పెట్టి మెటీరియల్ కూడా అందజేస్తుందని విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించి ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రమేష్‌బాబు, లక్ష్మీకాంతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీత్యాగరాజస్వామి ఆరాధన దినోత్సవం

చిట్వేలి, జనవరి 31 ప్రభాతవార్త



కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో ఒకరైన శ్రీత్యాగరాజ స్వామి ఆరాధన దినోత్సవాన్ని చిట్వేలి మండల పరిధిలోని నాయి బ్రాహ్మణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాత చిట్వేలిలోని శ్రీత్యాగరాజస్వామి ఆలయం నుంచి స్వామివారి చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై చిట్వేలి గ్రామ ప్రధాన వీధిలో నాయి బ్రాహ్మణులు మూకుమ్మడి వాయిద్యాలతో పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో అన్నదానం నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలు మాట్లాడుతూ 'నాదోపాసన ద్వారా భగవంతుని చేరుకోవచ్చని' ప్రగాఢ విశ్వాషంతో తన అశేష కీర్తనలతో విరాజల్లిన శ్రీత్యాగరాజ స్వామి వారి ఆరాధన దినోత్సవాన్ని ప్రతి యేడాది ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

'వార్త'కు స్పందన

## కొండ ప్రాంతంలో అధికారుల హెచ్చరిక బోర్డులు

బద్వేలు, జనవరి 31 ప్రభాతవార్త :



కొండలు, గుట్టలు, చెరువులకు అధికారులు పట్టాలు ఇచ్చారని, వాటి ద్వారా కొండను త్రవ్వి ఆక్రమిస్తున్నారని వార్త దినపత్రికలో కొండకు పట్టా అనే శీర్షిక వెలువడిన నేపథ్యంలో అధికారులు స్పందించారు. పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో గల పోలేరమ్మ తిప్ప సమీపంలోని మడకలవారిపల్లె గ్రామ పొలం సర్వే నెంబర్ 1030 లో ప్రభుత్వ అవసరాల కోసం వదిలిన కొండను సైతం కబ్జాదారులు ఆక్రమించారు. ఆక్రమించడమేగాక కొండను చదును చేస్తూ క్రయ, విక్రయాలకు శ్రీకారం చుట్టారు. దీంతో వార్త దినపత్రికలో వరుసగా కథనాలు రావడంతో స్పందించిన అధికారులు కొండ ప్రాంతంలో చదును చేసిన భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. భూమిని ఎవరైనా ఆక్రమించిన యెడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిక బోర్డులు వేశారు. ఎట్టకేలకు రెవిన్యూ అధికారులు స్పందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు

– సిడిపివో వసంతబాయ్

బద్వేలు అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :



బద్వేలు, బి.మఠం, బి.కోడూరు మండలాలయందు బద్వేలు ప్రాజెక్టు నందలి పై మూడు మండలాల నందు ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, అంగన్వాడీ ఆయాల పోస్టులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ సిడిపివో వసంతబాయ్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేలు, బి.మఠం, బి.కోడూరు మండలాలలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బి.మఠం నందు సోమిరెడ్డిపల్లె అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు బిసి–సి, బి.కోడూరు నందు గల బి.కోడూరు–1 అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు ఎస్సీ అభ్యర్థి, బద్వేలు మండలం నందు ఖాళీ ఉన్న అంగన్వాడీ ఆయాలకు గాను వెంకటశెట్టిపల్లె ఓసి, వీరబల్లె బిసి–బి, రాజుపాలెం–3 ఎస్టీ, బి.కోడూరు మండలం నందు రెడ్డివారిపల్లె ఎస్సీ, సిద్దుగారి పల్లె ఎస్టీ, పాయలకుంట్ల బిసి–డి మరియు బి.మఠం మండలం చౌదరివారిపల్లె ఓసి, మదిరెడ్డిపల్లె బిసి–బి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారులు స్థానిక వివాహిత మహిళగా ఉంటూ తేది 01-7-2021 నాటికి 21 సంవత్సరాలు దాటి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్, రేషన్ కార్డు, ఓటరు కార్డు, కుల ధృవీకరణ పత్రాలను తీసుకొని అటెస్టేషన్ చేయించి ఈ నెల 6వ తారీఖున సాయంత్రం 5 గంటల లోపు ఐసిడిఎస్ కార్యాలయం, బద్వేలు నందు సమర్పించాలని వారు తెలిపారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

– తహసీల్దార్ పీర్‌మున్నీ

ఓబులవారిపల్లె, జనవరి 31, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం వై.కోట రెవెన్యూ పొలంలో 8వ నంబరు 1763లో 5 ఎకరాల భూమిని కొందరు భూ కబ్జాదారులు ఆక్రమించి చెట్లు నాటడంతో పిర్యాదు మేరకు మంగళవారం ఓబులవారిపల్లె తహసీల్దార్ పీర్‌మున్నీ తన సిబ్బందితో పొలంలోకి వెళ్లి చెట్లు పెరికి హెచ్చరిక బోర్డులు నాటారు. ఎక్కడైనా ఎటువంటి రికార్డులు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు మణికంఠ, హరి తదితరులు పాల్గొన్నారు.

## దీప బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన శిబిరం

గాలివీడు.జనవరి31 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అద్యక్షులు కసిరెడ్డి వెంకట శివారెడ్డి జన్మదినం సందర్భంగా దీప బ్లడ్ బ్యాంక్ వారి ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మండలంలోని గోరాన్ చెరువు గ్రామం కరిమిరెడ్డిగారిపల్లిలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం హర్షదాయకమన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి గర్భిణీలకు, అత్యవసరంగా కావలసిన రక్తం దానం చేసి ప్రాణదాతలు కావాలని యువకులను ప్రోత్సహించారు. ఈ శిభిరంలో దాదాపు 40 మంది రక్తదానం చేశారు.కార్యక్రమంలో మండల యూత్ లీడర్ వెంకటరమణారెడ్డి, బి.సి.సంఘం జిల్లా అద్యక్షుడు మల్లికార్జున, దీపబ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్స్ నరేష్, వెంకటేష్, మహేష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలి

రామాపురం.జనవరి31 ప్రభాతవార్త



ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని మండల ఉపాధ్యక్షులు బాబునాగరాణి, రవిశంకర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు జి..జనార్దన్‌రెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణలు అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సభా భవనంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖలపై సమీక్షించారు. మొదటిగా వ్యవసాయం, విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, ఇరిగేషన్, హౌసింగ్, ఉపాధి, వెలుగు హౌసింగ్, శాఖల పనితీరుపై నివేదికలు చదివి వినిపించారు. తహశీల్దార్ సత్యానందం సివిల్ సప్లై ఆయన వివరించారు. భూరీసర్వేకు రైతులు పూర్తిగా సహకరించాలన్నారు. రెవెన్యూ సమస్యల విషయంలో తహశీల్దార్ ఆ శాఖకు సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఏఈ వరప్రసాద్‌రెడ్డి పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడివో హైదర్‌వలి మాట్లాడుతూ సమావేశానికి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని చెప్పినప్పటికి సరైన సమాచారం తీసుకురాకపోవడంతో సిబ్బందిపై ఆయన ఆగ్రహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు నాగభూషణ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు

సంబేపల్లి.జనవరి31 ప్రభాతవార్త



కుష్టువ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంబేపల్లి డా.భగవద్గీత అన్నారు. మంగళవారం ఆమె ఎర్రగుంట్ల కస్తూర్బా గురుకుల పాఠశాల బాలయోగి గురుకుల పాఠశాలల్లో లెప్రసి కుష్టువ్యాధి నివారణపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒంటిపై స్పర్ష లేని తెల్లటి పొడమచ్చలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించి వ్యాధిని నిర్ధారించుకోవాలన్నారు. కుష్టువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. అలాగే ఇది శాపం కాదని ఒక సాధారణ జబ్బు అని సకాలంలో చికిత్స చేయించుకునేలా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కుష్టు వ్యాధి నయం కావడానికి మంచి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కరుణాదేవి, కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి, సిహెచ్ఓ రాణి, సూపర్‌వైజర్ సదాశివరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్‌రెడ్డి, ఏఎన్ఎంలు, తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

## సంక్షేమాల రథసారధి ముఖ్యమంత్రి జగన్

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 31 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమాల పథకాల రథసారధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనియాడబడుతున్నారని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శెట్టిగుంట, కుక్కలదొడ్డి గ్రామాల్లో ఘనంగా గడప గడపకు ప్రభుత్వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని అమలు చేయడంలో ముఖ్యమంత్రి నిరంతరం ప్రజా సంక్షేమానికి కంకణబద్ధుడై పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కుక్కలదొడ్డి గ్రామం నందు కారు దిగగానే పూలమాలలతో చల్లుతూ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలకు గజమాలలతో స్వాగతం పలుకుతూ ఘనంగా స్వాగత సత్కారాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిగుంట ఎంపిటిసి షఫీ, అంబటి మురళి, కుక్కలదొడ్డికి చెందిన రమణ, మాజీ సర్పంచ్ జహింగీర్‌తో పాటు సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, బిసి విజిలెన్స్ మెంబర్ బత్తల సుబ్రమణ్యం, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ కంద్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజుతో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## రైలు నిలుపుదల కోసం సంతకాల సేకరణ

నందలూరు, జనవరి 31 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని బస్టాండు కూడలిలో ఐకెపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైలు నిలుపుదల కోసం సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందలూరు అంటేనే రైల్వేకి ప్రసిద్ధి. గుంతకల్ రైల్వేడివిజన్ కాని, సికింద్రాబాదు డివిజన్‌లో నందలూరుకు ఉన్న ప్రాముఖ్యత విలువ కట్టలేనిది అన్నారు. అంత చరిత్ర కలిగిన మండలం నేడు రైళ్లు ఆగకబోసిపోయి ఉండడం చాలా దారుణమైన పరిస్థితి అన్నారు. దీనిపై మండలంలోని ప్రజలు ఏకతాటిపైకి వచ్చి అందరం కలిసికట్టుగా ఉండి పార్టీలకతీతంగా ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేసి ఊరి సమస్య కేంద్ర, రాష్ట్రస్థాయిలో నాయకులకు, రైల్వే అధికారులకు తెలిసేలా చేయాలనే ఉద్దేశ్యంతో జరుగుతుందని అన్నారు. మండలంలో ఉన్న అన్నిపార్టీల నాయకులు ప్రస్తుత పరిస్థితిని గుర్తించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం సాయం త్రం వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం చూస్తుంటే వారికి నాయకుల మద్దతు లేకపోవడం శోచనీయమన్నా రు. దీనిని ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి మేము ఇతరపార్టీల వారిని కలుపుకొని వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఐకెపిఎస్ అధ్యక్షు లు మస్తానయ్య, ప్రధాన కార్యదర్శి కె.విశ్వనాథ్, నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతి సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నందలూరు గ్రామ సర్పంచ్ మోడపోతల రాము, ఎంపిటిసిలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

పులివెందుల, జనవరి 31, ప్రభాతవార్త :



పులివెందులలో పురాతన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని ఆలయ కమిటి ఛైర్మన్ సుధీకర్‌రెడ్డి కోరారు. మంగళవారం పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, తదితరులను ఆయన కలిసి ఆహ్వానపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మాధవాచారి, కనక, వైఎస్ఆర్‌టీఎఫ్ నాయకులు వెంకటనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లాలో వాసవీ క్లబ్ సేవలు అంతర్జాతీయ స్థాయిలో రెండవ స్థానం

బద్వేలు అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :



అంతర్జాతీయ స్థాయిలో వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు కడప జిల్లా రెండవ స్థానం దక్కించుకుంది. జిల్లాలోని వి 206ఎ డిస్ట్రిక్ట్ వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ గోల్డ్ మెడల్ అవార్డును దక్కించుకున్నారు. అంతర్జాతీయ స్థాయిలో 31 జిల్లాలు ఉండగా మన కడప డిస్ట్రిక్టు రెండవ స్థానం దక్కించుకుంది. వి 206ఎ జిల్లా స్టార్ట్ అయి 12 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకూ ఎవరూ దకి క్కించుకోని అవార్డును తల్లం సుధాకర్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల పలువురు వారి సేవలను అభినందించారు. తల్లం సుధాకర్ గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవే లక్ష్యంగా పేద ఆర్యవైశ్యులకు వారి వంతు సహాయ సహకారాలు అనేక సంవత్సరాల నుండి అందజేయడమే కాకుండా జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులను దృష్టిలో పెట్టుకొని ఆ రోజు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఎంతో మంది నిరుపేదలకు వారి ఉపాధి కొరకు కుట్టు మిషన్లు కూడా అందజేయడం జరిగిందని, అలాగే ప్రభుత్వ పాఠశాలల వద్ద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందని నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తూ పలువురు ఆర్యవైశ్యుల మన్ననలు పొందిన వ్యక్తిగా తల్లం సుధాకర్ నిలిచారు. తల్లం సుధాకర్ సేవలను గుర్తించి ద్వారకా తిరుమలలోని ఎస్.వి. మండలంలో జరిగిన 1600 క్లబ్‌లకు సంబంధించిన సమావేశంలో వారికి గోల్డ్ మెడల్‌తో సత్కరించడం పట్ల అంతర్జాతీయ స్థాయిలో పలువురు క్లబ్ సభ్యులు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తల్లం సుధాకర్ వాసవీ క్లబ్ గవర్నర్‌గా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో రెండవ స్థానం వచ్చినందుకు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి, వాయిస్ గవర్నర్ చంద్రన్, ఇంటర్నేషనల్ సెక్రటరి ఇరుకుల రామకృష్ణ, ఇంటర్నేషనల్ ట్రెజరర్ సంతోష్ చక్రవర్తి, ఫ్యాకల్టీ లీడర్ తిరువీధి వేణుగోపాల్ లు మాట్లాడుతూ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తల్లం సుధాకర్ అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతోనే వారికి గోల్డ్ మెడల్ రావడం ఎంతో సంతోషకరం అని వారు వారిని అభినందించారు. రాబోవు రోజులలో కూడా ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకొని నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూతనిచ్చే విధంగా ముందుకు పోవాలన్నారు. డిస్ట్రిక్ట్‌లో ఉన్న ఐఈసి ఆఫీసర్స్ తల్లం సుధాకర్ 100 శాతం విజయవంతం చేసి మెడల్ సాధించినందుకు దాసా సందేశ్, భూమా సూర్యనారాయణ, శేషపణి, సుంకు చంద్రశేఖర్, కట్టా అమర్, జిల్లా ఆఫీసర్స్, క్లబ్ ప్రెసిడెంట్‌తో పాటు బద్వేలు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మాజీ గవర్నర్ కొండపల్లి సుభాష్, జోన్ ఛైర్మెన్లు బెస్తమళ్ళ సునీల్ కుమార్, చాటకొండు వెంకట సుబ్బయ్యతో పాటు పలువురు ఆర్యవైశ్యులు వారిని అభినందించారు.

## దిశా యాప్ పై విద్యార్థులకు అవగాహన

బద్వేలు, జనవరి 31 ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సచివాలయ మహిళా పోలీసుల ఆధ్వర్యంలో దిశ యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తులో యువత ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. దిశ యాప్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, నకిలీ రుణ ఆఫర్స్, నకిలీ ఉద్యోగాలు, వ్యక్తిగత భద్రత తదితర అంశాలపై కొని ఉదాహరణల ద్వారా చక్కటి అవగాహన కల్పించారు. సచివాలయ మహిళా పోలీసులు విద్యార్థులకు, పోలీసులకు మధ్య వారధిగా ఉన్నారన్నారు. అనంతరం కళాశాల పరిపాలనాధికారి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం గర్వించదగ్గ విషయం అని, అందులో మహిళా పోలీసులను వినియోగించి వారి ద్వారా విద్యార్థినుల భద్రతను పర్యవేక్షించడం ప్రశంసనీయం అన్నారు. పోలీసు వారి సేవలను కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలపై అవగాహన కల్పించారు. సచివాలయ మహిళా పోలీసులు మాట్లాడుతూ నకిలీ రుణ యాప్స్, దిశ యాప్, ర్యాగింగ్ తదితర వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు ఏవైనా సమస్యలు ఉన్న యెడల రక్షణ కోసం వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్లు 1930, 1098, 100 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ప్రభుత్వ చట్టాలపై పరిసరాలలో కూడా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐ శ్రీకాంత్‌ను మహిళా పోలీసుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపక బృందం, సచివాలయ వార్డు మహిళా పోలీసులు మీనా, తేజశ్వని, శ్రీలక్ష్మీ, ప్రశాంతి, మల్లేశ్వరి, లక్ష్మి, వరలక్ష్మి, వసుధ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

